Published from Kadapa RNI NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించిన తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి

లోపలి పేజీలో

కడప KADAPA

| సంపుటి:01 | సంచిక:211 | శనివారం | జులై 05, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/- |
|---|---|---|---|---|---|---|
| Vol.No.01 | Issue No.211 | Saturday | 05 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\- |

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోసేదెవరు..?





అక్రమమని తెలిసి అనుమతులు ఇవ్వడం వెనుక అంతర్యమేమిటీ...
ప్లానింగ్ సెక్రటరీ లు చక్కగా ప్లానింగ్ చేస్తున్న దేమిటీ...

-పైసలకోసమా..ప్రజా ప్రయోజనాల కోసమా...
-బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లు ఉండేది బాధ్యత కోసమా...భారీగా దండుకోవడానికా...
-బిల్డర్ లే బ్రోకర్ లుగా ఒకవైపు మారుతుంటే...
-బ్రోకర్ భార్గవ్ లాంటి వాళ్లే బిల్డింగ్స్ కు ప్లాన్ లిప్పిస్తుంటే...
-ఏసీపీ,డీసీపీ స్థాయి అధికారులు ఏమి చేస్తున్నట్లు...
-దోచుకున్నది దాచుకోవడమన్నది నిజమే అంటారా...
-64 వార్డుల్లో జరుగుతున్న నిర్మాణాలెన్ని..వాటికి ప్లాన్ లెన్ని ..
-ఒక్కో నిర్మాణం కు లక్ష రుసుము చెల్లించిన ...
-కార్పొరేషన్ ఆదాయంకు గండి కొట్టే దెంత...
-కోట్లల్లో చలానాలు చెల్లిస్తే కార్పొరేషన్ ఖజానా నిండదా...
-కార్పొరేషన్ ఖజానా నుండి జీతాలు తీసుకుంటూ...
-లంచాల కోసం లాలూచీ పనులు చేస్తుంటే...
-సిటీ ప్లానర్ చల్లగా ఏసీ లో కూర్చుంటే...
-చతికల బడుతున్న చలానుల సంగతేంటి...
-వినపడని వాయిస్..కనపడని ఎడిటర్ కు ఇచ్చే మామూళ్లు ఎంత...?
-ప్రజలకోసమే వాయిస్ ఉంటే పందికొక్కులా మంది సొమ్ము
-దోచుకోవడానికి దారి చూపించేదెవరు...?
-నాటి గంధం ప్రసాద్ కు అండగా ఉన్న ఆ వాయిస్ లదే హవ్వా సాగుతుంటే...
-వైసీపీ కార్పరేటర్ లకే కార్పొరేషన్ దాసోహం అంటుంటే...
-ప్రధమ పౌరురాలిపై పుకార్లు షికార్లు చేస్తుంటే...
-పట్టణ ప్రణాళిక విభాగంలో ఎన్నో పొరపాట్లు జరుగుతుంటే..
-విజిలెన్స్ నివేదికలే నిగ్గు తేల్చినా ...
-కమిషనర్ కళ్ళకు గంతలు కడుతుంటే...
-అక్రమ నిర్మాణాలకోసం అక్షరాలు రాని వాడు జర్నలిస్టులవుతుంటే...
-అక్రమ బిల్డింగ్ ల వాటాల కోసం అరెస్ట్ లదాకా వచ్చి ఆగుతుంటే...
-వాటాల కోసం తన్నుకుని ఖాఖీల కాడికి వెళ్తుంటే...
-ఈ అవినీతి ఇంకెంతమంది నీతి లేని వారిని పరిచయం చేస్తుందో...
-అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం జరుగుతుందా...
ఈ కార్పొరేషన్ లో అవినీతి కంపు కడిగేవారెవరో...



పూర్తి వివరాలు వచ్చే సంచికలో..



















## వైయస్ జగన మళ్లీ అధికారంలోకి వస్తాడని బాబు, పవన్ కళ్యాణ్‌లకు భయం

### మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-
డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న పవన్ కళ్యాణ్‌కు హెలికాప్టర్‌లో సీటు, స్పెషల్ ఫ్లైట్ తప్ప ఈ ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉందా? అని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ నేత అంబటి రాంబాబు ప్రశ్నించారు . జగన్‌ని అధికారంలోకి రానివ్వనని చెప్పడం కన్నా.. చంద్రబాబును మోస్తూ ఉంటానని చెప్తే మంచి దని అంబటి రాంబాబు చురకలంటిచారు. వైయస్ జగన మళ్లీ అధికారంలోకి వస్తాడని చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు భయం పట్టుకుందని విమర్శించారు. శుక్రవారం తాడేప ల్లిలోని వైయస్ఆర్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన అంబటి రాంబాబు.. కూటమి నేతల తాటాకు చప్పుళ్లకు భయపడమని హెచ్చరించారు.

మిగతా 2లో



పేదలకు ఇళ్ల స్థలాలపై రెవెన్యూ, మునిసిపల్, హౌసింగ్ మంత్రులతో సబ్ కమిటీ
అభ్యంతరం లేని నివాస స్థలాకు డిసెంబర్ లోగా రెగ్యులరైజేషన్ పూర్తి
2027 డిసెంబర్ నాటికి రీ సర్వే 2.0
భూ వివరాలు దృశ్యరూపంలో కనిపించేలా ప్రత్యేక పోర్టల్
ఫ్రీ హోల్డ్ భూములపై జీవోఎం సూచనల ఆధారంగా నిర్ణయం
ప్రోటోకాల్ విధుల నుంచి రెవెన్యూ సిబ్బందికి మినహాయింపు
ఏ మంత్రి పర్యటన కు వెళితే ఆ శాఖ అధికారులే ప్రోటోకాల్ లో వెళ్లేలా ఆదేశాలు
సచివాలయంలో నిర్వహించిన రెవెన్యూ శాఖపై రివ్యూలో సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు

# ఆగస్టు నుంచి కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ప్రజల సమస్యల పరిష్కారం ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ శాఖ అనునిత్యం పనిచేయాలి, శాఖ పరిధిలో తెచ్చే ప్రతి కార్యక్రమం కూడా ఆ దిశగానే ఉండాలని సిఎం చంద్రబాబు నాయడు అన్నారు. రెవెన్యూ శాఖ లో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపితే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని...గత ప్రభుత్వం కారణంగా తలెత్తిన సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రజలకు సాంత్వన చేకూర్చాలని సిఎం అన్నారు. ఈ విషయంలో గ్రామ స్థాయి ఉద్యోగి నుంచి రాష్ట్ర స్థాయి అధికారి వరకు సాంకేతికతను ఉపయోగించుకుని క్షేత్ర స్థాయిలో ఫలితాలు వచ్చేలా చూడా లని సిఎం సూచించారు. శుక్రవారం సచివాయంలో రెవెన్యూ శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు రెండు గంటల పాటు సమీక్ష చేశారు. భూ సమస్యలు, ప్రజల అర్జీలు, రెవెన్యూ శాఖలో సేవలు సులభతరం చేసేందుకు తీసుకుంటున్న చర్యలతో పాటు వివిధ అంశాలపై సమీక్ష చేశారు.

మిగతా 2లో



## నైపుణ్యం పోర్టల్... ఉద్యోగాల కల్పనకు మిషన్ మోడ్ తో తీసుకెళతాం: మంత్రి నారా లోకేశ్

రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు
సెప్టెంబర్ 1 నాటికి 'నైపుణ్యం' పోర్టల్ ప్రారంభించాలని అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం
ప్రతి మూడు నెలలకు ఒకసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాల నిర్వహణ
ఐటీఐల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.600 కోట్ల నిధులు కేటాయింపు
విదేశీ ఉద్యోగాల కోసం దేశాల రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరపాలని సూచన
పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే ఆటోమేటిక్‌గా రెజ్యూమ్ తయారయ్యేలా ఏర్పాట్లు

2

## తాటాకు చప్పుళ్లకు భయపడం.. 2029లో మీరెలా వస్తారో చూస్తాం

మార్కాపురంలో రూ.1,290 కోట్ల తాగునీటి పథకానికి పవన్ శంకుస్థాపన
రంపాలు, కుత్తుకలంటూ బెదిరిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టీకరణ
గత పాలకుల్లో ఇంకా రౌడీయిజం ఆలోచనలు ఉన్నాయని ఆరోపణ
సామాన్యును భయపెడితే సహించేది లేదని తేల్చిచెప్పిన పవన్



ప్రజాభూమిప్రతినిధి,ప్రకాశం జిల్లా, మార్కాపురం
రంపాలు తెస్తాం, కుత్తుకలు కోస్తాం వంటి తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్, వైసీపీ నేతలకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

మిగతా 2లో

## ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి: జగన్

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-
ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులకు, సాధారణ పౌరులకు రక్షణ కరువైందని, ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడలేని ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేదని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు."ఏపీలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది. రెడ్‌బుక్, పొలిటికల్ గవర్నన్స్‌లతో ఆంధ్రప్రదేశ్ రక్తమోడుతోంది. వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై ఒక పథకం ప్రకారం తప్పుడు కేసులు పెడుతూ అరెస్టులు చేయిస్తున్నారు. అదీ వీలుకాక పోతే, తమవాళ్లని ప్రోత్సహించి మరీ దాడులు చేయిస్తున్నారు. గుంటూరు జిల్లా మన్నవ గ్రామ దళిత సర్పంచి నాగమల్లేశ్వరావును పట్టపగలే కొట్టి చంపేప్రయత్నంచేశారు. దీనికి సంబంధించిన వైరల్ అయిన



వీడియో రాష్ట్రంలో మాఫియా, దుర్మార్గపు పాలనను తెలియజేస్తోంది.

మిగతా 2లో

ప్రజాభూమి

## వైయస్ జగన మళ్లీ అధికారంలోకి వస్తాడని బాబు, పవన్ కళ్యాణ్‌లకు భయం

మొదటిపేజీ తరువాయి

'పుష్ప సినిమా అన్నా, ఆ సినిమాలోని హీరో అన్నా పవన్ కళ్యాణ్‌కు నచ్చదు. అందుకే ఆ సినిమాలోని డైలాగులు పోస్టర్ వేసిన యువకుడిపై కేసులు పెట్టి అరెస్టు చేయించారు. సినిమా షూటింగులు చేసుకుంటూ రాష్ట్రంలో ఏం జరుగుతుందో పవన్ తెలుసుకోలేక పోతున్నారు. చంద్రబాబు ఇచ్చిన డబ్బులు తీసుకొని, ఆయన ఇచ్చిన స్క్రిప్టులు చదవటమే పనిగా పెట్టుకున్నారు. పవన్‌కి ఇల్లు, ఆఫీసు కట్టిస్తున్నది చంద్రబాబు కాదా?, హరిహర వీరమల్లు సినిమా రిలీజ్ పేరుతో దియేటర్ల యాజమాన్యాలను బెదిరించారు. నాగబాబుని మంత్రి పదవిలోకి తీసుకుంటానని చంద్రబాబు లెటర్ రాసిచ్చి మోసం చేశాడు. మరి పదవి ఇవ్వలేదని చంద్రబాబును ఎందుకు అడగటం లేదు?' అని అంబటి ప్రశ్నించారు. సింగయ్యను ప్రయివేటు కారు ఢీకొట్టి చనిపోయాడని తొలుత ఎస్పీ చెప్పారు తర్వాత మాట మార్చారు. ఆ తర్వాత జగన్ కారే ఢీకొట్టిందంటూ ఆయన మీద కూడా కేసు పెట్టారు. సింగయ్యను ఆస్పత్రికి తరలించటానికి 40 నిమిషాలు ఎందుకు ఆలస్యం చేశారు?, అంబులెన్స్ లో ఎక్కకముందు చక్కగా మాట్లాడిన వ్యక్తి ఆ తర్వాత ఎలా చనిపోయారు?అని అంబటి నిలదీశారు.

# సంపాదకీయం

## వచ్చే ఎన్నికల్లో జగన్ గెలుస్తాడా.. వైసీపీ లెక్కలెలా ఉన్నాయ్...?



వచ్చే ఎన్నికలకు ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది. అయినా.. ఇప్పటి నుంచే జగన్ గెలుస్తాడని.. తమ ప్రభుత్వం వచ్చేస్తుందని పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు చర్చ చేస్తున్నారు. పార్టీ అధినేత జగన్ కూడా.. మనదే ప్రభుత్వం అన్నధీమాను వ్యక్తం చేస్తున్నారు. దీనికి 2 కారణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే వైసీపీ పెద్ద ఎత్తున ఈ విధమైన ప్రచారాన్ని ముందుకు సాగిస్తోంది. అయితే.. ఈ వ్యవహా రంపై విశ్లేషకుల వాదన మరో విధంగా ఉంది. ఇంతకీ వైసీపీ చెబుతున్న కారణాలు చూస్తే..

1) ప్రజల్లో వ్యతిరేకత: కూటమి సర్కారుపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోయిందని వైసీపీ అంచనా వేస్తోంది. రైతులు, మధ్యతరగతి వర్గాలు.. మహిళలు ఆందోళనతో ఉన్నారని నాయకులు చెబుతున్నారు. అయితే.. దీనిపై విశ్లేషకుల వాదన వేరేగా ఉంది.

వ్యతిరేకత ఇంకా పెరగలేదని.. ఎప్పటికప్పుడు అలాంటి సంకేతాలు వస్తున్న దరిమిలా.. సర్కారు వాటిని సర్దుబాటు చేసుకుంటోందని చెబుతున్నారు. కాబట్టి వైసీపీ ఆలోచన సరికాదన్నది వారి వాదన.

2) కూటమిలో కుమ్ములాట: ఈ విషయాన్ని కూడా వైసీపీ తరచుగా ప్రస్తావన చేస్తోంది. కూటమిలో నాయ కులు కలివిడిగా లేరని.. విడివిడిగానే ఉన్నారని చెబుతోంది. గత ఏడాది ఎన్నికలకు ముందున్న పరిస్థితి ఇప్పుడు లేదని అంటున్నారు. అందుకే.. వచ్చే ఎన్నికల నాటికి కూటమి ముక్కచెక్కలు అవుతుందని ఇది తమకు లాభిస్తుందని అంచనా వేస్తున్నారు. దీనికి కొన్ని ఉదాహరణలు కూడా చెబుతున్నారు. అయితే.. దీనిని విశ్లేషకులు ఖండిస్తున్నారు.కూటమి పార్టీల్లో రెండు కాదు.. మూడు ఉన్నాయన్న విషయాన్ని జగన్ మరిచిపోతున్నారని.. ప్రముఖ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బీజేపీ-జనసేన ఐక్యత ఎక్కడా తగ్గలేదని చెబుతున్నారు.

టీడీపీతో మాత్రమే కొంత విభేదాలు కనిపిస్తున్నాయని అంటున్నారు. ఒకవేళ వైసీపీ ఊహించినట్టుగా.. కూటమి విడిపోయినా.. టీడీపీ మాత్రమే సెపరేట్ అయి.. బీజేపీ-జనసేన ఐక్యంగా ముందుకు వెళ్తాయని అంటున్నారు. ఇది వైసీపీ ఓటు బ్యాంకును చీల్చుతుందని.. మళ్లీ 2024 `లాంటి` ఫలితాన్నే ఇచ్చే అవకాశం ఉందని అంటున్నారు. కాబట్టి వైసీపీ చెబుతున్నది సరికాదని అంటున్నారు.

# ఆగస్టు నుంచి కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ"అక్టోబర్ నాటికి ప్రతి ఒక్కరికీ శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి. ప్రభుత్వం వచ్చిన తరువాత 43.89 లక్షల మందికి కుల ధ్రువీకరణ ప్రతాల అందేజేశారు. మిగిలిన వారికి కూడా వీటిని అందించాలి. ఒకసారి ధృవీకరణ పత్రం పొందితే, వారి కుటుంబ సభ్యులకు ఆటోమేటిక్ గా ఆ డాటా ఆధారంగా కుల ధృవీకరణ పత్రం వచ్చేలా చూడాలి. ఎస్సీలకు స్మశాన వాటికల స్థలాల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలి. 363 హేబిటేషన్స్ కు స్మశాన వాటికలకు స్థలాలు ఇవ్వాలి. దీనికి భూసేకరణ కోసం రూ. 137 కోట్లు అవసరం. వచ్చే రెండు మూడేళ్లలో పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమం పూర్తి చేయాలి అన్నారు.

### జర్నలిస్ట్ లకు ఇళ్ళ స్థలాలు

"జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం గ్రాంట్స్ కింద ఇచ్చే అంశాన్ని పరిశీలించండి. ఈ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ఉండడంతో...ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంలో న్యాయపరమైన సలహాలు తీసుకోండి. రాష్ట్రంలో ఇల్లు, ఇంటి స్థలం లేని వాళ్లు ఉండకూడదు. రెండేళ్లలో అందరికీ ఇంటి స్థలం ఇవ్వాలి. అలాగే మరో రెండేళ్లలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి. అంటే వచ్చే 4 ఏళ్లలో ప్రతి ఒక్కరికి ఇల్లు అనే లక్ష్యాన్ని చేరుకోవాలి. ఇళ్ల స్థలాలకు ఈ ఏడాది కాలంలో ఇప్పటి వరకు 99,390 మంది అప్లై చేశారు. దీని కోసం 2,051 ఎకరాలు అవసరం. మ్యానిఫెస్టో చెప్పినట్లు పట్టణాల్లో 2 సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల కోసం భూ సేకరణ సేకరణ చేసి ఇద్దాం. అర్బన్ లో టిడ్కో ఇళ్లు ఇస్తాం....రూరల్ లో మూడు సెంట్ల తో స్థలాలు ఇద్దాం. దీనిపై క్యాబినెట్ రెవెన్యూ, హౌసింగ్, మునిసిపల్ మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేద్దాం" అని సిఎం అన్నారు.రెవెన్యూ శాఖలో ప్రజల అర్జీపై అధికారులు మాట్లాడుతూ" కూటమి ప్రభుత్వ వచ్చిన తరువాత నిర్వహించిన 17600 రెవెన్యూ సదస్సుల్లో 1.85 లక్షల దరఖాస్తులు ప్రజల నుంచి వస్తే వీటిలో 1,85,049 పరిష్కారం అయ్యాయి. ఇంకా 668 మాత్రమే పెండింగ్ లో ఉన్నాయి. అలాగే ఏడాదిలో రెవెన్యూ శాఖలకు సంబంధించి 4,50,603 గ్రీవియన్స్ వచ్చాయి. వీటిలో 3,99,645 పరిష్కారం చూపాం. ఆటో మ్యూటేషన్స్ లో 1.93 లక్షలు ధరఖాస్తులు వస్తే...వాటిలో 1.77 లక్షలు పరిష్కరించాం. ప్రజల అర్జీల పరిష్కారం విషయంలో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తున్నాం. అధికారుల స్థాయిలో పరిష్కరించ లేని సమస్యలు, న్యాయపరమైన చిక్కులు ఉన్న సందర్భాల్లో ప్రజలకు వాటిపై వాస్తవాలు వివరిస్తున్నాం. గత ప్రభుత్వ అక్రమాలకు వేదికగా చేసుకున్న భూముల ఫ్రీ హోల్డ్ వ్యవహారంపై జీవోఎం 10 రకాల సూచనలు చేసింది. దీనిపై ఈ నెల 9వ తేదీన మరో మారు మంత్రుల సబ్ కమిటీ సమావేశం ఉంది అని అధికారులు వివరించారు. జీవోఎం ఇచ్చిన 10 సూచనల్లో 8 సూచనలకు సిఎం కూడా అంగీకారం తెలిపారు. దీనిపై మంత్రుల కమిటీలో మరింత చర్చించి ప్రభుత్వం ముందుకు వెళ్లనుంది. అక్టోబర్ నాటికి ఫ్రీ హోల్డ్ అంశానికి పూర్తి పరిష్కారం చూపాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులకు స్పష్టం చేశారు.

### సర్వే రాళ్లపై బొమ్మల తొలగింపు పూర్తి

ముఖ్యమంత్రి మాట్లాడుతూ "గత ప్రభుత్వంలో జగన్ సర్వే రాళ్లపై తన బొమ్మలు ముద్రించుకున్నాడు. వీటికి సంబంధించి 77.9 లక్షల సర్వే రాళ్లపై పేర్లు, బొమ్మల తొలగింపు పూర్తి చేశారు. అలాగే సర్వే పూర్తయిన భూ యజమానులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను ఆగస్టు నాటికి అందచేయండి. ముద్రణ పూర్తి చేసి 21.86 లక్షల మందికి తొలివిడతగా పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వండి. ప్రతి పట్టా దారు పాసు పుస్తకంపై క్యూఆర్ కోడ్ తో పాటు....ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి భూ యజమాని తమ భూమి వివరాలు వ్యక్తి గతంగా తెలుసుకునే వెసులుబాటు కల్పించాలి. ఆధార్ కార్డు తో సమగ్ర భూ వివరాలు రావాలి. తమ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియాలి. అదే విధంగా ప్రభుత్వం తెచ్చిన కొత్త జీవోలు, పాలసీలకు అనుసరించి....అన్ని ఉత్తర్వులతో కలిపి కొత్త రెవెన్యూ మాన్యువల్ ఆగస్టు నాటికి తేవాలి. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తుల పరిష్కారంపై ప్రైవేటు టీంతో ఆడిటింగ్ చేయాలి. అప్పుడు సమస్యల పరిష్కారం పై ఒక అంచనా వస్తుంది. అలాగే ప్రజలు అనధికారికంగా ఉంటున్న అభ్యంతరం లేని ప్రాంతాల్లో రెగ్యులరైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలి. డిసెంబర్ లోపు ఈ తరహా అన్ని ధరఖాస్తులు పరిశీలించి రెగ్యులరైజేషన్ పూర్తి చేయాలి. వాట్సాప్ గవర్నెన్స్ లో 56 సర్వీసులు ఉన్నాయి. వాడుకలో లేని సర్వీసులను తొలగించాలి. మన మిత్రలో 9 లక్షల మంది సర్వీసులు కోసం రిక్వెస్టులు పెట్టారు. అయితే సర్వీసులు పొందిన వారు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారా లేదా అనేది కూడా చూడాలి. వారసత్వంగా వచ్చే భూములును పంచుకునే విషయంలో రూ.100 చెల్లించి సక్సెషన్ చేసుకోవచ్చు. ఆ భూమి విలువ రూ. 10 లక్షల విలువైన ల్యాండ్ అయితే రూ. 100...ఆ పైన విలువైన ల్యాండ్ అయితే రూ. 1000 చెల్లించి సక్సెషన్ చేసుకోవచ్చు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి గ్రామ వార్డు సిబ్బందికి అవసరమైన అధికారాలు ఇవ్వాలి. అలాగే రీసర్వే 2.0కు ఆర్థిక సమస్య రాకుండా చూడండి. కేంద్రం ఇచ్చే నిధులను రీ సర్వేకే ఇవ్వండి. డిసెంబర్ 2027 రాష్ట్రంలో ప్రతి గ్రామంలో రీ సర్వే 100 శాతం పూర్తి చేయాలి. రీ సర్వే పూర్తి అయ్యేవరకు గ్రామ వార్డు సచివాలయాల్లో సర్వేయర్లను యథావిధిగా కొనసాగించాలి. ప్రతి మూడు నెలలకు దీనిపై సమీక్ష చేస్తాము. అదే విధంగా నాలా చట్టం రద్దుకు అవసరమైన కసరత్తు పూర్తి చేసి క్యాబినెట్ ముందుకు తీసుకురావాలి" అని సిఎం చెప్పారు.

రెవెన్యూ వాళ్లకు ప్రోటోకాల్ డ్యూటీల నుంచి మినహాయింపు రెవెన్యూ అధికారులపై తీవ్రమైన పని ఒత్తిడి ఉంటుందని..దీని కారణంగా కూడా సేవల విషయంలో పూర్తి స్థాయి ఫలితాలు రావడం లేదని అధికారులు తెలిపారు. జిల్లాలకు, తమ ప్రాంతానికి ఏ మంత్రి వచ్చినా, మరే అధికారి వచ్చినా ప్రోటోకాల్ విధులు తాసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు చూస్తున్నారని.. దీని కారణంగా వారి అసలు పని మరుగున పడుతుందని సిఎం దృష్టికి తెచ్చారు. దీనిపై సిఎం మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు ప్రోటోకాల్ డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని చెప్పారు. జిల్లాల్లో కూడా జిఎడి తరుపున ప్రోటోకాల్ నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని అన్నారు. దీని కోసం జిల్లా స్థాయిలో అవసరమైన విధంగా ప్రోటోకాల్ విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని సిఎం సూచించారు. మంత్రులు జిల్లాలకు వెళ్లినప్పుడు వాళ్ల శాఖ అధికారులు వెళితే సరిపోతుందని సిఎం అన్నారు. అలాగే డిప్యూటీ కలెక్టర్ పోస్టు అనేది పనిష్మెంట్ పోస్టు కాదని....వాళ్లకు అవసరమైన సదుపాయాలు కల్పించి వారితో పనిచేయించుకోవాలని సిఎం చెప్పారు.

### భూ వివరాలు కనిపించేలా పోర్టల్

రెవెన్యూ శాఖ తీసుకువస్తున్న కొత్త పోర్టల్ గురించి రివ్యూ లో అధికారులు సిఎంకు వివరించారు.

రాష్ట్ర పరిధిలో ఏరకమైన ల్యాండ్ ను అయినా ఆ పోర్టల్ ద్వారా ఫిజికల్ గా చూడవచ్చు. పోర్టల్ లో సదరు ల్యాండ్ ను మార్క్ చేయగానే ఆ ల్యాండ్ యజమాని నుంచి సమస్త వివరాలు అక్కడ కనిపిస్తాయి. హద్దులతో సహా ఆ ల్యాండ్ వివరాలు తెలుసుకోవచ్చు. ఆ ప్రాంతంలో ఉన్న అడవులు, ప్రభుత్వ భూములు, రోడ్లు, నీటి ప్రాంతాలు, చెరువులు, ఆక్రమణల్లో ఉన్న స్థలాలు, వివాదాల్లో ఉన్న స్థలాల వివరాలు కూడా స్క్రీన్ మీద కనిపిస్తాయి. ఎవరైనా భూమి అమ్మాలన్నా కొనాలన్నా కూడా పక్కాగా ఆ ల్యాండ్ ఎవరి పేరుతో ఉందో చూడా చూడవచ్చు అని అధికారులు సూచించారు. ఇతర శాఖలతో కూడా సమన్వయం చేసుకుని ఈ పోర్టల్ ను సమగ్రంగా తీసుకురావాలని సిఎం సూచించారు. దీనికి ఆలోచించి మంచి పేరు పెట్టాలని అధికారులకు సిఎం సూచించారు. గతంతో పోల్చుకుంటే రెవెన్యూ శాఖ పనితీరు కొంత గాడిన పడిందన్న సిఎం....ప్రజల సమస్యల పరిష్కారంలో, పూర్తి స్థాయి సంతృప్తి సాధించడంలో మరింత ఎఫెక్టివ్ గా పనిచేయాలని సూచించారు. సమీక్షలో మంత్రి అనగాని సత్య ప్రసాద్, సిసిఎల్ జి.జయలక్ష్మి తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తాటాకు చప్పుళ్లకు భయపడం.. 2029లో మీరెలా వస్తారో చూస్తాం

మొదటిపేజీ తరువాయి

గత పాలకుల్లో ఇంకా రౌడీయిజం, గుండాయిజం చేయాలన్న ఆలోచనలు కనిపిస్తున్నాయని, సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తే మాత్రం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.ప్రకాశం జిల్లా మార్కాపురంలో శుక్రవారం రూ.1,290 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న రక్షిత తాగునీటి పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ వైసీపీ నేతల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ప్రస్తుతం 11 సీట్లు గెలిచిన మీకు మేం గౌరవం ఇస్తున్నాం. మా పాలనలో ఏమైనా తప్పులుంటే చెప్పండి, సరిచేసుకుంటాం. అంతేగానీ, బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోం" అని అన్నారు.గతంలో వైసీపీకి 151 సీట్లు వచ్చి, తాను రెండు చోట్లా ఓడిపోయినప్పుడే ధైర్యంగా నిలబడి పోరాడామని పవన్ గుర్తుచేశారు. "అలాంటి మమ్మల్ని ఎదుర్కోవడానికి ఎంత దమ్ము కావాలో ఆలోచించండి. ఇప్పుడు 2029లో మా అంతు చూస్తామంటున్నారు. అసలు అప్పటికి మీరెలా అధికారంలోకి వస్తారో మేమూ చూస్తాం" అంటూ సవాల్ విసిరారు. తనకు వైసీపీలో ఏ ఒక్కరిపైనా వ్యక్తిగత కక్షలు లేవని, కానీ ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు.

### మా కుటుంబం కనిగిరిలో ఉండలేకపోయింది

ప్రకాశం జిల్లా ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలతో తనకు వ్యక్తిగత అనుబంధం ఉందని, ఆ సమస్య తీవ్రత తనకు బాగా తెలుసని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పవన్ మాట్లాడుతూ,"నా చిన్నప్పుడు సుమారు రెండేళ్ల పాటు ఈ ప్రకాశం జిల్లాలోనే ఉన్నాను. ముఖ్యంగా కనిగిరి ప్రాంతంలో నివసించేవాళ్లం. అక్కడి నీటిలో ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉందని, దానివల్ల మోకాళ్లు, వెన్నెముకలు వంగిపోయే ప్రమాదం ఉందని తెలియడంతో, కేవలం 6 నెలల్లోనే మా కుటుంబం ఆ ఊరు విడిచి వెళ్లిపోయింది" అని పవన్ వివరించారు.అప్పటి నుంచి ఇప్పటికీ ఆ ప్రాంతంలో తాగునీటి సమస్య కొనసాగడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లోరైడ్ సమస్య కారణంగా అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులపై తనకు పూర్తి అవగాహన ఉందని, అందుకే ఈ సమస్య పరిష్కారానికి కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. తాను ఎదుర్కొన్న సమస్యను ఇప్పుడు ప్రజాప్రతినిధిగా పరిష్కరించే అవకాశం రావడంపై పవన్ సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి: జగన్

మొదటిపేజీ తరువాయి

నాగమల్లేశ్వర్రావు కుటుంబం మొదటినుంచి వైసీపీలో ఉండడం, ప్రజల్లో వారికి మంచి గుర్తింపు ఉండడం టీడీపీ వారికి కంటగింపుగా మా రింది. పలుమార్లు బెదిరించినా, భయపెట్టినా వెనకడుగు వేయకపోవడంతో, రాజకీయంగా అక్కడ, ఆ ప్రాంతంలో వైసీపీ ప్రాబల్యాన్ని తట్టుకోలేక స్థానిక ఎమ్మెల్యే తన కార్యకర్తలను పురిగొల్పి ఈ దాడులు చేయించారు. ఆ వీడియోలు చూస్తే, జరిగిన దాడి ఎంత అన్యాయమో, ఎంత హేయమో కనిపిస్తుంది. చంద్రబాబు గారు స్వయంగా ప్రోత్సహిస్తూ, తన వాళ్లతో చేయిస్తున్న ఈ దారుణాలతో, వరుసగా జరుగుతున్న ఘటనల నేపథ్యంలో, రాష్ట్రంలో ఎవ్వరికీ రక్షణలేని పరిస్థితులు నెలకొన్నాయి. మాఫియా తరహాలో రాష్ట్రాన్ని నడుపుతున్న చంద్రబాబుకు అసలు పదవిలో ఉండే అర్హత ఉందా? రాజకీయ నాయకులకు, పౌరులకు రక్షణ లేని ఈ రాష్ట్రంలో, రాజ్యాంగాన్ని, చట్టాన్ని ఉల్లంఘిస్తూ, లా అండ్ ఆర్డర్ కాపాడలేని పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన ఎందుకు పెట్టకూడదని ప్రశ్నిస్తున్నాను" అంటూ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## నైపుణ్యం పోర్టల్... ఉద్యోగాల కల్పనకు మిషన్ మోడ్ తో తీసుకెళతాం: మంత్రి నారా లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా.. యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న సింగిల్ ప్లాట్ ఫామ్ 'నైపుణ్యం పోర్టల్'ను సెప్టెంబర్ లో ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో నేడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధి కల్పనకు మిషన్ మోడ్ విధానంలో నైపుణ్యం పోర్టల్ ను ప్రజల్లోకి తీసుకెళతామని వెల్లడించారు. ఇందులో 90 రోజులపాటు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు సెప్టెంబర్ 1 నాటికి నైపుణ్యం పోర్టల్ ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలకు అనుగుణంగా నైపుణ్యం పోర్టల్ ను తీర్చిదిద్దుతున్నట్లు ఈ సందర్భంగా అధికారులు వివరించారు. మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. నైపుణ్యం పోర్టల్ లో ప్రతిఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ఆటోమేటిక్ గా రెజ్యూమ్ సిద్ధమయ్యేలా పోర్టల్ ను తీర్చిదిద్దాలని ఆదేశించారు. అలాగే స్కిల్ అసెస్ మెంట్, అన్ని కంపెనీల్లోని ఖాళీగా ఉన్న ఉద్యోగాల అవకాశాలను యువతకు తెలియజేసి తగిన నైపుణ్యాన్ని పెంపొందించి వారికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమగ్ర సమాచార సేకరణకు వివిధ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి మూడు నెలలకోసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయాల పనితీరుపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రాన్ని క్లస్టర్ల వారీగా విభజించి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించే అంశంపై అధికారులు మంత్రికి వివరించారు.

### మంత్రి లోకేశ్ కృషితో ఐటీఐల అభివృద్ధికి రూ.600 కోట్లు కేటాయించిన కేంద్రం

ఇటీవల ఢిల్లీ పర్యటన అనంతరం ఐటీఐల అభివృద్ధికి హబ్ అండ్ స్పోక్ విధానంలో కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం ద్వారా రూ.600 కోట్లు కేటాయించడం జరిగిందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ఓమ్ క్యాప్ విభాగంపైనా సమావేశంలో చర్చించారు. విదేశాల్లో ఉద్యోగ, ఉపాధి కల్పనను మరింత సులభతరం చేసేలా ఆయా దేశాల రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరపాలని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ సూచించారు. ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేశ్ కుమార్, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ అండ్ మొబిలిటీ అడ్వైజర్ సీత శర్మ, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు తదితరులు పాల్గొన్నారు.

### మోదీయే నాకు స్ఫూర్తి... : మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టాటా మోటార్స్‌కు రూపాయికే భూమి కేటాయించిన స్ఫూర్తితో, ఏపీలోనూ అదే తరహా విధానాన్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. విశాఖపట్నాన్ని అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా, దిగ్గజ సంస్థలకు నామమాత్రపు లీజు ధరలకు భూములు కేటాయిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు నారా లోకేశ్ వెల్లడించారు.రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని లోకేశ్ అన్నారు. ఇందులో భాగంగా, ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ కాగ్నిజెంట్‌కు కేవలం ఒక్క రూపాయి లీజుపై 21.31 ఎకరాల భూమిని కేటాయించామని తెలిపారు

# కూటమి హయంలో సర్వతో ముఖాభివృద్ధి భీమిలి ఎమ్మెల్యే గంటా

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పరదేశిపాలెంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్ల అప్పులు మిగిల్చిందని.. ఆ అప్పుల ఊబి నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని పేదరికం లేని సమాజం కోసం కలలు కంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీ4 పేరుతో ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మద్య నిషేధం.. పెన్షన్.. అమ్మ ఒడి.. పథకాల పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. విధ్వంసం, అరాచకాల పునాదులపై వైసీపీ నిర్మాణం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు హామీ ఇచ్చిన విధంగానే రూ.3 వేల పెన్షన్ రూ.4 వేలకు పెంచామని.. టీచర్ల కొరత తీర్చడానికి 16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించామని.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి.. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరించామని.. మహిళలకు గ్యాస్ సిలిండర్లు.. తల్లికి వందనం.. తదితర పథకాలను అందిస్తున్నామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, రైతులకు రూ.20 వేల సాయాన్ని వచ్చే నెల నుంచి అందించనున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మొల్లి హేమలత, గాడు చిన్ని కుమారి లక్ష్మి, లొడగల అప్పారావు, బోయి రమాదేవి, మొల్లి లక్ష్మణరావు, అప్పలరాజు, ఎం.సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ స్వామిని దర్శించుకున్న హెూం శాఖ మాత్యులు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



టర్నర్ సత్రంలో జరుగుతున్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహెూత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు జగన్నాథ స్వామి శ్రీ రాముని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పాండురంగ స్వామి ఆలయం, పాయకరావుపేట తరపున హెూం శాఖా మాత్యులు వంగలపూడి అనిత , ఆలయ ఈఓ దివ్య తేజ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వారిని దేవదాయ శాఖ జిల్లా సహాయ కమీషనర్ టి అన్నపూర్ణ, ఆలయ ఈఓ టి రాజ గోపాల్ రెడ్డి, అర్చకులు జగన్నాథాచార్యులు, రంగన్నాధచార్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి, దర్శనం అనంతరం వేదాశీర్వచనం చేసి ప్రసాదం అందచేశారు. శ్రీరాముని రూపంలో ఉన్న జగన్నాథుడిని దర్శించుకున్నందుకు చాలా ఆనందంగా ఉందని, ప్రజల బాగు రాష్ట్రం అభివృద్ధి కోసం కోరుకున్నట్టు అనిత అన్నారు. అనంతరం శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం, రామతీర్థం సహాయ కమిషనర్ మరియు ఈఓ వై.శ్రీనివాసరావు దంపతులు, సీనియర్ అసిస్టెంట్ డి రామారావు, స్థానాచార్యులు గొడవర్తి నరసింహాచార్యులు ప్రధానార్చకులు ఖండవిల్లి కిరణ్ కుమార్ రామతీర్థం దేవస్థానం నుండి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. మధ్యాహ్నం 1200 భక్తులకు అన్న ప్రసాద వితరణ , సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

# ఘనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

## ముఖ్య అతిధిలు గా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం (జగన్)

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధి లక్ష్మీపురం కాలనీలో విప్లవ జ్యోతి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్) పాల్గొని ముందుగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిధులు మాట్లాడుతూ స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహెూజ్వల శక్తి అని, ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బి. సుబ్బరాజు, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, ఏ. సూర్యనారాయణ, బిల్డర్ రాజు, సుబ్బరాజు, కొవ్వూరు రామరాజు పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకను ఘనంగా నిర్వహించిన - గాజువాక టిడిపి శ్రేణులు

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



గాజువాక టిడిపి కార్యా లయంలో గాజువాక నియోజకవర్గం శాసన సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవ వీరుడు, మన్యం వీరుడు కీర్తిశేషులు అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలను వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దాస్య సుంకాల నుంచి భారతదేశ పౌరులను విముక్తి కలిగించడానికి సాయుధ పోరాటమే శరణ్యమని నమ్మి గిరిజనులను చైతన్యపరచి వారిలో స్వాతంత్ర పోరాట కాంక్షను రగిలించి స్వతంత్ర ఉద్యమాన్ని నడిపిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ముఖ్యంగా నేటి యువత వారి ఆశయ సాధనలో కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ పరిశీలకులు ఎంవీఎస్ చౌదరి , గాజువాక నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు తమిరే శివప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు నూకరాజు , జాజుల గంగరాజు, దాట్ల శ్రీనివాసరాజు, తాతారావు తదితర తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కోట మండలం డిఎంహెచ్వో సిబ్బంది తనిఖీలు

ప్రజా భూమి, కామవరపు కోట



కామవరపుకోటలో శ్రీ సాయిరాం దయాగ్నొస్టిక్ సెంటర్ను, దుర్గా మెడికల్ షాప్ ను, సాయిరాం క్లినిక్ ను, సాయిరాం మెడికల్ షాప్ ను తనిఖీ చేసిన డిఎంహెచ్వో కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారిని . సాయిరాం వైద్య క్లినిక్ డాక్టర్కు 20 సంవత్సరాల నుండి వైద్యం నిర్వహిస్తున్న సరైన సర్టిఫికెట్ లేదని గుర్తించారు, శ్రీ సాయిరాం దయాగ్నిస్ట్ సెంటర్ కు రిజిస్ట్రేషన్ లేదని తెలిపారు. వీటి పైన డిఎంహెచ్ తుది నివేదికను ఇవ్వనున్నట్లు చెప్పారు.

# ఘనంగా మహా సుదర్శన జయంతి

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



గుంతకల్లు మండలం, కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవాలయంలో మహా సుదర్శన మూర్తి జయంతిని పురస్కరించుకొని శుక్రవారం స్వామి, అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాకేష్ స్వామి మాట్లాడుతూ ఆషాడ మాసంలోఈ పండుగను అన్ని వైష్ణవ దేవాలయంలో జరుపుకుంటారు. సుదర్శన చక్రం మహావిష్ణు ఆయుధం.. కోటి సూర్యుల కాంతులతో సమానమైనది. మహా విష్ణువు కుడి చేతితో సుదర్శన చక్రాన్ని పట్టుకుంటాడు.. రాక్షసులను సంహరించారు. సుదర్శన చక్రం తేజస్సుకు చిహ్నం శ్రీరంగం మొదలైన క్షేత్రాలలో సుదర్శన చక్రానికి ప్రత్యేకంగా ఆలయాలు ఉన్నాయి. తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవాల్లో చివరిదిస్వామి పుష్కరిణిలో చక్ర స్నానం జరుగుతుందని తెలియజేశారు. శ్రీనివాస చక్రవర్తి దంపతుల వివాహ వార్షికోత్సవం, మేస్త్రినాగరాజు కూతురు పుట్టినరోజు,జూటూరు సాయి హర్షిత పుట్టినరోజును పురస్కరించు కొనిస్వామి అమ్మవారి నిత్య పూజకు సేవకు,నిత్య అన్న దానానికి నగదు రూపంలో విరాళం అందజేశారు. వీరి పేరిట ఇకపై ప్రతి ఏటా ఇదే తేదీన శాశ్వత సేవ కార్యక్రమాలు జరుపుతామన్నారు.

# స్థానిక సంస్థలు బలోపేతానికి నిర్దిష్ట విధివిధానాలు అవసరం

## -జాతీయ సదస్సులో సూచనలు చేసిన మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




స్థానిక సంస్థలు బలోపేతం కావడానికి నిర్దిష్టమైన వి ది, వి ద ా న ా ల న ు అవలంభించాల్సిన అవసరం ఉందని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు.హర్యానా గుర్గావ్ లో రెండు రోజుల చైర్ పర్సన్ ల జాతీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు రోజులు పాటు వివిధ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు సాధించిన ప్రగతి పై అవగాహన కల్పించారు. పలు అంశాలపై చర్చలు జరిపారు. ఇందులో భాగంగా మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ సూచనలు చేస్తూ స్థానిక సంస్థలు తక్కువ ఆదాయ వనరులు కలిగి ఉంటాయని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అండగా నిలిచి, నిధులు కేటాయించడంతో పాటు స్థానిక సంస్థలను బలోపేతం కావడానికి పెద్ద చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యానికి ఇంజన్ లాంటివారని, ప్రభుత్వాలు అన్ని విధాలా సహకారం అందిస్తే స్థానిక సంస్థలు మరింత బలోపేతమై ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా మునిసిపల్ చైర్ పర్సన్ లు హర్యానా గవర్నర్ దత్తాత్రేయ ప్రత్యేకంగా స్థానిక సంస్థ అభివృద్ధిపై చర్చించారు.

# కొండల రావు పాలెం లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ సూపర్ సక్సెస్

**పాల్గొన్న వేలాదిమంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు**

**ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తూనే ఉంటాం**

**మాజీ మంత్రి రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి కారుమూరి మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిది



.ఎన్నికల్లో ఏదో విధంగా గెలిచేందుకు తెలుగుదేశం కూటమి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ అమలు చేయలేని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీని కూడా అమలు చేయలేదని చంద్రబాబు నాయుడు జీవితంలో అబద్ధం తప్ప నిజమే చెప్పడని వైసిపి ఎమ్మెల్సీ వైసీపీ కోఆర్డినేటర్ మాజీమంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం జిల్లా స్థాయి మరియు దెందులూరు నియోజకవర్గం విస్తృత సమావేశం బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని వైసీపీ జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి ఆధ్వర్యంలో పెదవేగి మండలం కొండలరావు పాలెం లోని కొఠారు అబ్బయ్య చౌదరి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఇంటింటి కి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ అంటూ హామీల బాండ్ ఇచ్చి మోసం చేశారని ప్రజలు ఇప్పటికైనా తెలుసుకోవాలని సంపద సృష్టిస్తానని ఆయన జేబులు నింపుకునే మట్టి మాఫియా ఇసుక మాఫియా బ్రాందీ మాఫియా నిర్వహిస్తున్నారని అన్నారు. టిడిపి కూటమీ ప్రభుత్వం ఇదేవిధంగా వైసీపీ నాయకులు కార్యకర్తలపై కేసులు పెడితే తొందర్లోనే వైసిపి ఆధ్వర్యంలో చలో జైలు రోకో అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంతమందిని అరెస్ట్ చేస్తారో చూస్తామని కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ తాను కొల్లేరు ప్రజలకు గాని మరి ఎవరికైనా గాని ఒక్క రూపాయి కూడా బాకీ లేనని కొల్లేరుని అభివృద్ధి చేసింది తానేనని టిడిపి వారికి చిత్త శుద్ధి ఉంటే చర్చకు రావాలని తనపై లేనిపోని అబద్ధాలు చెప్పి తన ఇంటికి కొంతమంది టిడిపి వారిని గొడవలు చేసేందుకు దాడులు చేసేందుకు ఆస్తులు ధ్వంసం చేసేందుకు పంపించడం ధర్మం కాదని అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని తాను ఎప్పుడు గొడవలు కానీ మరే విధంగా గొడవలకు గాని అబద్ధ ప్రచారాలు చెప్పలేదని దెందులూరు నియోజకవర్గం శాంతియుతంగా ప్రశాంతంగా ఉండాలని కోరుకునేవాడిని వాటికి భంగం కలిగించవద్దని అబ్బాయి చౌదరి అన్నారు. కారుమూరి సునీల్ మాట్లాడుతూ చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చితో ఏమి చేయడం లేదని ప్రచారాలు మాత్రం రోజు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజ మాట్లాడుతూ నాలుగు సార్లు సీఎం అయినప్పటికీ ఇచ్చిన మాట కట్టుబడని చంద్రబాబు నాయుడు ప్రజలందరి చెవిలో పువ్వు పెట్టారన్నారు ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఉన్న ఉద్యోగాలు పీకేస్తున్నారని అన్నారు. వంకా రవీంద్ర మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజలందరూ ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు దూల నాగేశ్వరావు మాట్లాడుతూ వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రశాంతంగా సమన్వయంతో శాంతియుతంగా నిరసన తెలుపుదామని రాబోయే కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కచ్చితంగా వస్తుందని అన్నారు వారు ఇచ్చిన 183 హామీలు అలాగే ఉన్నాయని వైసీపీ నాయకులు కార్యకర్తలపై కేసులు పెడుతూ ఇబ్బందులు పెట్టడం తప్ప వారు చేసింది ఏమీ లేదని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వైసీపీ కోఆర్డినేటర్ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి కారు మూరి నాగేశ్వరరావు, దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు తెల్లం బాలరాజు, పుప్పాల వాసు బాబు, మామిడిపల్లి జయప్రకాష్, నౌడు వెంకటరమణ, కంబం పాటి విజయరాజు, వంకా రవీంద్ర, బందరు పరిశీలకులు గురునాథం రాజమండ్రి మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, కారుమూరి సునీల్, వైసిపి దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని పెదవేగి మండలం వైసిపి అధ్యక్షుడు జానంపేట బాబు ఏలూరు రూరల్ మండలం అధ్యక్షులు తేరా ఆనంద్ పెదపాడు మండల వైసీపీ అధ్యక్షుడు అప్పన్న ప్రసాదు మండలాల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైల భ్రమరాంబికకు సారె సమర్పణ



ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైలం దర్శనానికి వెళ్లిన గుంతకల్లుకు చెందిన శ్రీకృష్ణ దత్త సాయి సేవా సమితి అధ్యక్షురాలు సాహితీ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ భ్రమరాంబికా దేవికి సారె సమర్పించారు. ఇందులో భాగంగా అమ్మవారికి పసుపు, కుంకుమ, వివిధ రకాల పూలు, పండ్లను అందజేశారు. శ్రీ మల్లికార్జున స్వామి, వీరభద్ర స్వామి, సాక్షి గణపతి, పలు ఉప ఆలయాల దేవత మూర్తులకు వస్త్రాల సమర్పించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న 500 మంది సేవకులకు సమితి అధ్యక్షురాలు సాహితీ రెడ్డి పసుపు, కుంకుమ, తాంబూలాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, శ్రీ దత్త సాయి సేవా సమితి సభ్యులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన శ్రీ దత్త సాయి సేవా సమితి కో – ఆర్డినేటర్లు, సేవకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ముతవల్లీని కలిసిన వైకాపా నేత



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణానికి చెందిన జామియా మసీద్ మాజీ ముతవల్లీ కలీముల్లాను వైకాపా నేత కొండూరు వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని ఆజాద్ నగర్ లో ఉన్న ఆయన నివాసానికి వేణుగోపాల్ రెడ్డితో పాటు పలువురు వైకాపా నాయకులు వెళ్లి కలిశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంత రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లకుంట ఆనంద రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సిఎన్ పి నాగరాజు, మాజీ కౌన్సిలర్ నాగభూషణ్ రెడ్డి, యువనాయకుడు నవీన్ రావణ్, అల్తాఫ్, ఇమ్రాన్, ఇలియాజ్, తదితర మత పెద్దలు, మైనార్టీ యువకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ, సబ్ డివిజన్ పరిధిలో ముద్దిరెడ్డిపల్లి సెక్షన్ లోని మణే సముద్రం, కొట్నూరు సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ మహేష్ కుమార్ తెలిపారు. మనేసముద్రం, మలుగూరు, యం.రంగాపురం, నందమూరి నగర్, గొల్లపల్లి, ఊటుకూరు,ముద్దిరెడ్డి పల్లి, సింగిరెడ్డి పల్లి, కొట్నూరు, కొల్లకుంట, కగ్గల్లు, గుడ్డంపల్లి, యం.బీరేపల్లి గ్రామాల్లో సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కారణంగా శనివారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటలవరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని చెప్పారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## -ఏఐటియూసి నాయకుల డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మున్సిపాలిటీలోని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఏఐటియూసి ఆధ్వర్యంలో ఈ నెల 3వతేదీ నుండి 15వ తేదీ వరకు దశల వారీ ఆందోళన కార్యక్రమాలుకు రాష్ట్ర సమితి పిలుపు ఇచ్చిందని తెలిపారు. ఈ నెల 15వ తేదీ చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రధాన డిమాండ్లుగా మున్సిపల్ రంగంలో ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు, పార్కు కూలీలకు, కార్యాలయ సిబ్బందికి, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి కేటగిరీల వారీగా రూ.21,000 నుండి రూ.24 వేల వేతనాలు జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, రిటైర్డ్, చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబంలోనే ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఏడు నెలల నుండి పెండింగ్ లో ఉన్న గొల్లపల్లి వాటర్ వర్కర్స్ జీతాలు చెల్లించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ చెల్లించి ఆప్కాస్ విధానంలోకి గొల్లపల్లి వాటర్ వర్కర్స్ ను తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పాఠశాలల స్వీపర్లకు, వాచ్ మెన్ లకు కనీస వేతనం రూ.21,000 అమలు చేయాలని తదితర డిమాండ్లతో కమిషనర్ కు వినతి పత్రం సమర్పించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటియూసి తాలూకా కార్యదర్శి మారుతీ రెడ్డి, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరేష్, సుబ్రహ్మణ్యం, గిరి, మారుతి, నందీష్, శివ శంకర్, ఐరన్, గొల్లపల్లి వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమేష్, అభిషేక్ పాల్గొన్నారు.



## బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన విప్లవీరుడు అల్లూరి సీతారామరాజు వేదుల జనార్ధన్

ప్రజాభూమి, జీలుగుమిల్లి



బ్రిటిష్ ప్రభుత్వాన్ని గరుడ గడలాటించిన యోధుడు అల్లూరు సీతారామరాజు అని వాల్మీకి విజ్ఞాన కేంద్రం అధ్యాపకులు వేదుల జనార్ధన్ అన్నారు. భారతమాత దాస్య శృంఖాలాల ను అహింసా, సత్యాగ్రహాల ద్వారా తెంచలేమని, విప్లవ పోరాటం ద్వారా తెం చగలమని, గిరిజనులలో స్పీకర్స్ , స్వాభి మాన చైతన్యాన్ని నింపి.. విప్లవ పోరాటాన్ని నడిపి బ్రిటిష్ వాళ్ళని గడగడలాడించిన మన్య వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ, దేశభక్తిని నేటి విద్యార్థులు, యువత స్ఫూర్తిగా తీసుకోవాలని... వాల్మీకి విజ్ఞాన కేంద్రం ఉపాధ్యాయుడు వేదుల జనార్ధన రావు పిలుపునిచ్చారు. నేడు వంకవారిగూ డెం వాల్మీకి విజ్ఞాన కేంద్రంలో పాఠశాల ప్రధానాచార్యులు ఎంవీఎస్ సుబ్రహ్మణ్య అధ్యక్షతన, మన్య వీరుడు అల్లూరి సీతారామరాజు.. 128 వ జయంతి జరిగింది. జయంతి సందర్భంగా పాఠశాల ప్రాంగణంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పాఠశాల ఉపాధ్యాయులు వెల్ల మనోహర్ రెడ్డి.. పుష్పమాలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు ఎంఎస్ సుబ్రహ్మణ్యం, వి కామేశ్వరి, వి మనోహర్ రెడ్డి, పి అమల, వై భారతీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూ సంస్కృతిని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉంది కన్వీనర్ తిప్ప బొట్ల రామకృష్ణ

ప్రజా భూమి, జీలుగుమిల్లి



హిందూ సంస్కృతిని ప్రతి ఒక్కరు కాపాడవలసిన బాధ్యత ఉందినీ ఎస్ ఎస్ ఎఫ్ కన్వీనర్ తిప్పాబట్ల రామకృష్ణ అన్నారు.
పల్లె పల్లెకు, గడపగడపకు... హిందూ ధార్మిక సంస్కృతి యొక్క విశిష్టత గురించి.. హిందువుల్లో చైతన్యం కోసం... ప్రతి ఒక్కరూ ప్రచార కరపత్రాలు తీసుకెళ్లి, అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఆ దిశలో సమరసత సేవా ఫౌండేషన్ (స్సఫ్ ) నిరంతరం పనిచేస్తున్న దని.. జిల్లా సమరసిత సేవ ఫౌండేషన్ కన్వీనర్ తిప్పా బొ ట్ల రామకృష్ణ... అన్నారు. నేడు జీలుగుమిల్లి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం నందు జీలుగి మిల్లి ఎస్ ఎస్ ఫ్ కన్వీనర్.. కొత్తూరి మోహన్రావు అధ్యక్షతన.. సమరసదు సేవా ఫౌండేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీవీ రామకృష్ణ విచ్చేసీ, తొలి ఏకాదశి సందర్భంగా.. ప్రతి నగర సంకీర్తన జరగాలని.. హిందూ ధర్మానికి వ్యతిరేకంగా జరుగుతున్న దుష్ప్రచారాల ని గ్రామాల్లో జరుగుతున్న మతం మార్పిడిలకు.. వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొంతు రామకృష్ణ, కక్కిరాల అప్పారావు, తెల్లం వెంకటేశ్వరరావు, ఊ క సూర్య చంద్ర రావు, గంధం గో తయ్య, రేపాక గోపాలం, చిట్లూరి చంద్రరావు, కొడవటి సత్యనారాయణ, కోలా లక్ష్మణ్, తనికెళ్ల నాని,, శ్రీనివాస్ గాంధీ మరియు జంగారెడ్డిగూడెం డివిజన్ ఎస్ ఎస్ ఎఫ్ ధర్మ ప్రచారక్ మంగళగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కె.కోట డిగ్రీ కళాశాలలోఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

ప్రజా భూమి, కామవరపుకోట




స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనల మేరకు కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం చరిత్ర మరియు ఎన్ ఎస్ ఎస్ విభాగముల సంయుక్త ఆధ్వర్యంలో నేడు అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం. మల్లేశ్వరరావు ప్రసంగిస్తూ అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర గురించి తెలియజేయడం తో పాటు బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాయిధ తిరుగుబాటు చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ఎన్ ఎస్ ఎస్ విభాగం కో - ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ తో పాటు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో మనసున్న మానవత్వం
### - క్యాన్సర్ బాధిత హోమ్ గార్డ్ కుటుంబానికి డీఎస్పీ డి శ్రావణ్ కుమార్ ఆర్థిక సాయం 10,000/- రూ.లు అందజేత

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి




.ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ విధి నిర్వహణలో కఠినమైన నిబద్ధతతో పాటు, మానవీయ విలువలకూ పెద్దపీట వేస్తూ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఏలూరు సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో హోమ్ గార్డ్ గా పనిచేస్తున్న పద్మ అనే మహిళ భర్త క్యాన్సర్ వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్న విషయం తెలుసుకున్న డీఎస్పీ , ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకుని, తన వ్యక్తిగత వంతుగా రూ. 10,000/- ఆర్థిక సహాయాన్ని ఈ రోజు స్వయంగా తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మన తోటి సహోద్యోగులు లేదా వారి కుటుంబ సభ్యులు కష్టాల్లో ఉన్నపుడు, మానవీయతతో స్పందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. పద్మ భర్త త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అని తెలియ చేసినారు.

## కేంద్రీయ పొగాకు బోర్డు స్వర్ణోత్సవాలు - మొక్కలు పంపిణీ

ప్రజాభూమి, బుట్టాయగూడెం



కేంద్రీయ పొగాకు బోర్డు స్వర్ణోత్సవాల్లో భాగంగా పాఠశాలలో మొక్కలు నాటి, విద్యార్థులకు, రైతులకు మొక్కలు పంపిణీ చేశారు. మండలంలోని రెడ్డి గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జంగారెడ్డి గూడెం పొగాకు బోర్డు ఆక్షన్ ప్లాట్ ఫారం - 18 సూపరిండెండెంట్ బి .శ్రీహరి ఆధ్వర్యంలో మొక్కలు నాటి, పాఠశాలలోని విద్యార్థులకు,గ్రామ రైతులుకు మొక్కలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ సుదీర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఠాగూర్, ప్రణతి, కుమార్, రైతులు గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ , అల్లూరి సోమేశ్వరరావు ,వీరకృష్ణ పసుమర్తి వీర కృష్ణ , బిక్కిన నాగరాజు, తదితర రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలపై ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



భీమడోలు మండలంలోని గుండుగొలను గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ ఈ రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం నాణ్యత, బోధనా ప్రమాణాలు, ప్రతి శుక్రవారం నిర్వహించే ఆరోగ్య శిబిరాలపై నమోదు చేసే రిజిస్టర్లు తదితర అంశాలను విపులంగా పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ, పాఠశాలలో అమలవుతున్న కార్యక్రమాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యారంగ అభివృద్ధి కోసం అవసరమైన సూచనలు అధికారులకు అందించారు.

## ఆరు ఏకరాలు పోరంబోకు భూమిని ఇండ్ల స్థలాలకు పరిశీలించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ముసునూరు మండలం వేలుపుచర్ల లోనిఆరు ఏకరాలు కొండ పోరంబోకు భూమిని ఇండ్ల స్థలాలు కొరకు అధికారులు, కూటమి నాయకులతో కలిసి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పరిశీలించారు. ఆరు ఏకరాలు భూమిని సర్వే చేసి,చదును చేసి ఇండ్ల స్థలాలకు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఎంతమందికి ఇండ్ల స్థలాలు పట్టాలు ఇవ్వవచ్చునని తహశీల్దారును మంత్రి అడగగా 60 మందికి ఇవ్వవచ్చునని తెలిపారు. సర్వే పనులు, లెవిలింగు పనులు పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు ఇండ్ల పట్టాలు అందజేయటకు సిద్ధం చేయాలని మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కె.వెంకటరమణ,యంపిడివో బి.ఏ.సత్య నారాయణ, కూటమి నాయకులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి ఒక మహోన్నత శక్తి.. అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు..

### అల్లూరి కి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వి..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం అల్లూరి సీతారామరాజు 128వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశం కోసం, ప్రజల కోసం ప్రతిఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్య పోరాటం కోసం అలుపెరగని కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు ధైర్యం, త్యాగనిరతి, నిరాడంబరత తరతరాలకు స్ఫూర్తిదాయక మన్నారు. త్యాగశీలత, దేశంపట్ల గౌరవం, ఐక్యత, సమగ్రతల స్ఫూర్తిని ఇటువంటి మహనీయుల నుంచి యువత అందిపుచ్చుకుని ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి ఎన్ ఎస్ కృపావరం,కలెక్టరేట్ పరిపాలనాధికారి నాంచారయ్య, కలెక్టరేట్ వివిధ విభాగాల్లోని సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలూరులో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



స్వాతంత్ర్య ఉద్యమంలో తన అసాధారణ ధైర్యసాహసాలతో బ్రిటీష్ ప్రభుత్వాన్ని కదిలించిన మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని ఏలూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి , మేయర్ షేక్ నూర్జహాన్ పాల్గొన్నారు. తొలుత జ్యూట్‌మిల్ సెంటర్ వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం భారీ బైక్ ర్యాలీని నిర్వహించి, ఎఎస్ఆర్ స్టేడియం వరకు సాగించారు. అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ నూర్జహాన్ పెదబాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చంటి గారు, రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు ఎఎంసీ ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, రిటైర్డ్ హెచ్ఎం జల్లా వీరభద్రరావు, బోసురాజు, రామకృష్ణంరాజు, శ్రీరామ్‌రాజు, భగవాన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంకోట గ్రామంలోసుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

ప్రజాభూమి, వేలేరుపాడు



పోలవరం నియోజకవర్గంవేలేరుపాడు మండలంరుద్రమకోట గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం అమలుపరచటంలో ముందుందని పేర్కొన్నారు. రాష్ట్రం ఎంత లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ పెన్షన్లు పంపిణీ ఒకటో తారీకు కొనసాగిస్తుందని, అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు నెలల వేతనాలు సకాలంలో చెల్లించటం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గత ఐదు సంవత్సరాలు గుంతల మయంగా మారి ప్రయాణికులు వాహనదారులు ఎన్నో ఇబ్బందులు పడ్డ రహదారులను పునరుద్ధరించటం అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. రానున్న వరదలు దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే నిర్వాసితులను ఏ విధంగా ఎక్కడికి సురక్షితంగా తరలించాలన్న సంకల్పంలో ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. పోలవరం నిర్వాసితులకు ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే ఆర్ అండర్ ప్యాకేజీ గృహ నష్ట పరిహారాలు 80 శాతం అందించిందని ,మిగిలినవి ఈనెల లేక వచ్చేనెల లో చెల్లించే పనిలో ప్రభుత్వం నిమగ్నమైందన్నారు. అర్హులైన సైతం నాన్ రెసిడెన్స్ పేరుతో ఇబ్బందులకు గురి చేశారని ఈ విషయాలన్నీ తాము ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ,మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, వారి సహకారంతో అధికారులకు సభ్యవరంగా సమస్యలను గురువారం విన్నవించినట్లు అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ ఏలూరు పార్లమెంట్ అధ్యక్షుడు శావిలి సుభాష్ చంద్రబోస్, బూత్ కన్వీనర్ అమరవరపు వెంకన్న, కో బూత్ కన్వీనర్ మద్దినశెట్టి వెంకన్నబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు కురిమెళ్ళ సుధాకర్, మండల తెలుగుయువత అధ్యక్షులు కోటిపల్లి ముత్యాలరావు, జనసేన పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కొవ్వాల క్రాంతికుమార్, గ్రామ పార్టీ నాయకులు కొఠారి సత్యనారాయణ, ముదిగోండ రామకృష్ణ, కొవ్వాల నరేష్, కొవ్వాల రామకృష్ణ, యనగంటీ వెంకట్రావు, రాయల నాగయ్య, అమరవరపు శివ, కొక్కెరపాటి ఇస్సాకు, కొక్కెరపాటి సీతామహాలక్ష్మి, తుంగా అలివేలు, మోదుగు రాంబాబు, బచ్చలకూర భాస్కరరావు, మక్కెన రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ స్వచ్ఛంద్రా విజన్ - 2047 పై సమీక్ష

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



కోట రామచంద్రపురం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ వద్ద వికసిత్ స్వచ్ఛంద్రా విజన్ 2047 పై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలవరం నియోజకవర్గంలోని 7 మండలాల అభివృద్ధిపై శుక్రవారం జరిగిన సమీక్ష సమావేశంలో అధికారులతో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చర్చించారు. మండలాలలోని సమస్యలు, వాటికి పరిష్కారాలు, స్థానిక అవసరాలకు తగిన ప్రణాళికతో ముందుకు తీసుకువెళ్ళాలన్నారు, ఉపాధి అవకాశాలు మెరుగుపడే అంశాలను పొందుపరచాలన్నారు. ప్రధానంగా వ్యవసాయ, పంటల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రయోగశాలలు ఏర్పాటు చేసి, రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చేలా శిక్షణ ఇచ్చే విధంగా ముందుకు సాగాలని తెలిపారు. చేనేత పనులు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వేస్ట్ మేనేజమెంట్ కి సంబంధించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. సోలార్ ప్యానల్స్ లో, సోలార్ బోర్స్ ని రైతులకు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలరాజు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఐటీడీఏ పీవో కె. రాములు నాయక్, బుట్టాయగూడెం పోలవరం, కొయ్యలగూడెం, జీలుగుమిల్లి, టి. నర్సాపురం, వేలేరుపాడు, కుకునూరు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి-ప్రగతిశీల విద్యార్థి సంఘం

ప్రజాభూమి, బుట్టాయగూడెం.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) డిమాండ్ చేసింది. మండలంలోని దొర మామిడి, లంకపాకల (కోయిదా) పాఠశాలలను పి డి ఎస్ యు సభ్యులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ. భూషణం మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాల్లో మౌలిక వసతులు కరువయ్యాయన్నారు. ఐటీడీఏ అధికారులు గిరిజన ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పాఠశాలలను అభివృద్ధి చేయడం లేదని విమర్శించారు. ముఖ్యంగా లంకపాకల (కోయిదా) పాఠశాలలో విద్యార్థులకు సరిపడా డార్మటరీ, మరుగుదొడ్లు లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. అంతేకాకుండా మరుగుదొడ్లలో స్లాబుల నుండి వర్షం నీరు కురుస్తున్నాయన్నారు. విద్యార్థులు భోజనం చేయడానికి డైనింగ్ హాల్ లేదన్నారు. వంట షెడ్డు కూడా శిథిలావస్థకు చేరిందని చెప్పారు. గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు కూరగాయలు, వస్తువులు పంపిణీ చేసే కాంట్రాక్టర్ నాణ్యమైనవి కాకుండా నాసిరకం కూరగాయలను, వస్తువులను పంపిణీ చేస్తున్నారన్నారు. విద్యార్థులు అనారోగ్యానికి విష జ్వరాలకు గురైతే ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స కోసం తీసుకువెళ్తే దొర మామిడి నుండి బుట్టాయగూడెం నుండి జంగారెడ్డిగూడెం నుండి ఏలూరు, విజయవాడ, గుంటూరు ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని విమర్శించారు. కావున లంక పాకల (కోయిదా) పాఠశాలకు అదనపు బిల్డింగులు, మరుగుదొడ్లు, మరియు భోజనశాల వంటషెడ్ నాణ్యమైన కూరగాయలను వస్తువులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దొర మామిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో వాడకుండా పాడైపోయి ఉన్న బిల్డింగులను కూల్చివేసి పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బన్నె వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## మలగలంపల్లి సబ్‌స్టేషన్కు బ్రేక్ డౌన్ కు గ్రహణం విడినట్లే

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ములుగులం పల్లి 11 కేవీకి తరచూ బ్రేక్ డౌన్ అవుతుంది రైతందానికి, ఇల్లు సరఫరాకు తీవ్ర ఆటంకం ఏర్పడిన నేపథ్యంలో విద్యుత్ ఉపకేంద్రంలో పి టి ఆర్ ఇంటర్నల్ కటింగ్ అవడంతో అంతరాయం ఏర్పడుతున్నట్లు అధికారులు చెప్పారు. దీనిపైన జిల్లా ఉన్నతాధికార్లకు నివేదించగా పి టి ఆర్, ఇంటర్నల్ కటింగ్, ఎల్.వి.1 లింబో, లోపాలున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. దీంతో ఏలూరు ఉన్నతాధికారులు హుటా హుటిన ములగలంపల్లి చేరుకొని విద్యుత్ ఉప కేంద్రంలోని లోపాలను దిద్దిపాటి చర్యలు చేపట్టారు. వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేశారు. పి టి ఆర్ ఆయిల్ ని కూడా మార్చడం జరిగిందని దర్భ గూడెం ఏఈ నాగ శేషు చెప్పారు. ములగలంపల్లి,పాములు వారి గూడెం లో ఏర్పడే అంతరానికి చెక్ చెప్పినట్లు అవుతుంది. ఇప్పటికే ఏజెన్సీలో విద్యుత్ ఏ సమయంలో ఉంటుందో ఏ సమయంలో లేక పోతుందో తెలియని పరిస్థితి నేపథ్యంలో, సందీప్ లో సడేమి అని ఇన్ని అవరోధాలు మధ్యన స్వర్ణ వారి గూడెం పంచాయతీ, ములగలంపల్లి పంచాయతీ లలో విద్యుత్ వెలుగులు నిరంతరాయం కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఈ కార్యక్ర మంలో జిల్లా ఇంజనీరింగ్ అధికారులు, ములగలంపల్లి 11 కెవి సిబ్బంది, లైన్మెన్లు పాల్గొన్నారు.

# విలేఖరి దొడ్డి శ్రీనివాసుని పరామర్శించిన జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతి..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామానికి చెందిన దొడ్డి శ్రీనివాస్ని జనసేన పార్టీ నాయకురాలు బాసర్లపూడి క్రాంతి శుక్రవారం విలేఖరి దొడ్డి శ్రీనివాసులూని పరామర్శించారు. రోడ్ యాక్సిడెంట్లో గాయపడి హాస్పిటల్లో శస్త్రా చికిత్సచేయించుకుని వచ్చిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు 99 టీవీ రిపోర్టర్ డాక్టర్ దొడ్డి శ్రీనివాస్ ని పరామర్శించి తన వంతు ఆర్థిక సాయం ఆయనకు అందజేసారు.ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతి ఈ సందర్భంగా మాట్లాడతూ నియోజకవర్గం లోజనసేన పార్టీ బలోపేతానికి మీ వంతు కృషి కూడా ఉందని,జనసేన పార్టీకి మీలాంటి కష్టపడి పని చేసేవారు కావాలని మీరు త్వరగా కోలుకుని మరల పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆమె ఆశ బావాణ్ని వ్యక్తం చేశారు. దొడ్డి శ్రీనివాస్ కుటుంబానికి ధైర్యం ఇచ్చి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసాని ఇచ్చారు

# ఘనంగా ప్రత్తిపాడులో అల్లూరి 128వ జయంతోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




మండల కేంద్రమైన ప్రత్తిపాడు లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా పత్తిపాడు సెంటర్లో పిసిసి సభ్యులు ధరణాలకోటశ్రీను. ఆధ్వర్యంలో సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా శుక్రవారం నివాళులర్పించారు. అనంతరం శ్రీను మాట్లాడుతూ దేశం గురించి ప్రాణాలర్పించిన సీతారామరాజు 128 వ జయంతి వర్ధంతి రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినాలు ప్రకటించాలని కోరారు. అలాగా సీతారామరాజు చేసిన సేవలు శ్రీను కొనియాడారు బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించారు అటువంటి నాయకుడిని . చిన్న వయసులో ప్రాణాలు కోల్పోవడం చాలా దురదృష్టకరమరి మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దాసరి సత్తిబాబు . ఇల్లింకవీరబాబు. మూరా రాజు గుర్రాల నల్ల బాబు . బత్తుల వెంకటేశు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా భాస్కరరావు పదవీ విరమణ సన్మానోత్సవం

ప్రజా భూమి జగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేట గ్రంథాలయ శాఖ కోరాపు ఉదయ భాస్కరరావు జగ్గంపేట గ్రంథాలయాధికారిగా విధులు నిర్వహించిన పదవీ విరమణ సమయంలో గ్రంథాలయ చదువరలు, ఉద్యోగులు, గ్రామస్తులు సన్మానించారు.-ఈ సన్మాన కార్యక్రమ అప్పలరాజు,వేముల కొండ జోగారావు,కొత్త, కొండ బాబు, మారిశెట్టి భద్రం, చంద్రమౌళి వేంకట శాస్త్రి మొదలగు వారి సమక్షంలో ఉదయభాస్కర్ రరావు దంపతులను,ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా ఉదయ భాన్కర్ మాట్లా తూ తన జన్మభూమి జగ్గంపేటలోనే పదవీ ఎరమణ చేయటం నా పూర్వజన్మ సుకృతం, ఇందరీ పెద్దల ఆసీస్సులు నాకు లభించడం దేవుడిచ్చిన వరం అని వారందరికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# కూటమి పాలనలో అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్...

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు..

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట



కూటమి పాలనలో మన రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆలమూరు మండలం చెముడులంకలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైసిపి హయాంలో పరదాల పాలన నడిచేదని కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన నడుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాల గురించి వివరించారు. నేరుగా ప్రజలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థులతో ముచ్చటించారు. పొగాకు వ్యాపారులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తల్లికి వందనం పథకం దేశంలోనే చరిత్ర సృష్టించిందని వ్యాఖ్యానించారు. ఒకటవ తారీఖునే ఠంచనుగా పింఛన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు, గ్రామాల్లో పరుగులు పెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇలా అన్ని అంశాల్లో కూటమిపాలన ప్రజల ఆదరాభిమానాలను పొందుతుందన్నారు.

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ





ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను శుక్రవారం ప్రత్తిపాడు మండలం, పెద శంకర్లపూడి లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందించిన శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటన్నింటినీ సరిచేస్తుందని అన్నారు. విద్యా ప్రమాణాలు పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల సిబ్బంది, అధికారులు, కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్లూరి పోరాట స్ఫూర్తితో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా పోరాడుదాం

## ఏ ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు పిలుపు.

ప్రజా భూమి, పెద్దాపురం



రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి సందర్భంగా పెద్దాపురం మండలం ఆనూరు గ్రామంలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏ ఐ ఎఫ్ టు యు) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి అటవీ సంపదను తెల్లదొరల పాలు అవకుండా ఎంతో పోరాటం చేసిన అల్లూరిని స్మరించుకోవడం ఎంతైనా భారత దేశ ప్రజల బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలోPDSU(v) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ఆనూరు గ్రామ నాయకులు పైడిమల్ల నాగరాజు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ సుపరిపాలనపై తొలి అడుగు

**ఏలేశ్వరం మున్సిపాలిటీలో నాలుగో వార్డ్ లో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై దృష్టి సారించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



కూటమి ప్రభుత్వానికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయితీ 4 వ వార్డులో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి తెలుగుదేశం డోర్ టు డోర్ క్యాంపెయిన్లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యే సత్యప్రభకు స్థానిక నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ఇంటింటికీ తిరిగి ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ఎమ్మెల్యే సత్యప్రభ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు,యువనేత నారా లోకేష్ ఆదేశాలతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య, మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్లు ,ఎండగుడి నాగబాబు,కోణాల వెంకట రమణ, పెంద్ర శ్రీను, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్ , శెట్టి చిన్న, జొన్నాడ వీరబాబు,బుద్ధ సూర్యప్రకాష్, అనంతారపు రాజు, గట్టెం రమణ, రెడ్డి రాజు, ఇల్ల అప్పారావు, బ్యాంకు రాజు, రాతికింది సతీష్, పలివెల శ్రీనివాస్, రుచి రమేష్ ,సూతి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



# పోలవరం నిర్వాసితులు పలు సమస్యల పై ఎమ్మెల్యే కు వినతిపత్రం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని పోలవరం ప్రాజెక్టు గిరిజనేతర నిర్వాసితులు రంపచోడవరం వద్ద ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి కలిసి పలు సమస్యలపై శుక్రవారం వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ జీవనాడి అయిన పోలవరానికి మాభూములు, ఇల్లు సర్వం త్యాగం చేస్తున్న మాకు ఇచ్చేపరిహారాలు అరకొరగా ఉన్నాయని అన్నారు. ప్రతినిర్వాశిత కుటుంబానికి పెరిగిన ధరలకు అనుగుణంగా ఆర్ అండ్ నష్టపరిహారం 12 లక్షల రూపాయలు ఇవ్వాలని, నిర్వాశితులు కోరుకున్న చోట పునరావాసం, ఇల్లు కట్టించి మౌలిక సదుపాయలు మరియు ఉఫాది అవకాశాలు కల్పించాలని, రీ నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటికి 18 సం?రం నిండిన యువతి యవకులకు ఆర్ అండ్ ఆర్ సష్టపరిహారం ఇప్పించాలని, ప్రతినిర్వాశిత కుటుంబానికి 2013 భూసేకరణ చట్టం అనుసరించి ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని, ఇంటి నష్టపరిహారం 2022 ఎస్ ఆర్ రెట్లు ప్రకారం ఇవ్వాలని, పోలవరం ప్రాజెక్ట్ మరియు దాని అనుబంద ప్రాజెక్టులలో నిర్వాశితులకు 50% ఉద్యోగాలు ఇవ్వలని ప్రభుత్వం జీ ఓ తీసుకురావలని ఎమ్మెల్యే కు వివరించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో బొర్రా నరేష్ కుమార్, బొర్రా నరసింహారావు, సిద్దు, ముత్యాల చంద్రశేఖర్, ఆది, వడ్డాణపు సత్యనారాయణ, ముత్యాలరావు, వెంకటరమణ, రేవు సింహాచలం, కోట్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెల్ సిగ్నల్స్ లేక అవస్థలు పడుతున్న మండల ప్రజలు (సి.పి.యం)

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండల పరిధిలోనీ దాదాపు ఏడు బి.ఎస్.ఎన్.ఎల్ సిగ్నల్ టవర్లు ఒక ఎయిర్టెల్ టవర్ దానిలో జియో ఉన్నా... సిగ్నల్స్ లేక మండల ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారని మండల సిపిఎం పార్టీ కార్యదర్శి పులి సంతోష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. అసలే గోదావరి వరదలు వచ్చే సమయం ఆసన్నమైంది. ఈ సమయంలో గోదావరి వరద నీటి పెరుగుదల తరుగుదల విషయాలపై ప్రజలు ఆందోళనలో ఉంటారు, ఈ సమయంలో ఈ ప్రాంతం మొత్తం సెల్ సిగ్నల్స్ ఫుల్లుగా కనబడుతున్నాయి కానీ ఫోను వినబడదు, నెట్ అయితే పొద్దాక తిరుగుడే తిరుగుడు .ఫోన్ పే ,గూగుల్ పే ఏవీ పనిచేయవు.ఇలాంటి సమయంలో ఈవిధంగా ఫోన్ సిగ్నల్స్ పనిచేయకపోవడం వల్ల మండల ప్రజానీకం అయోమయంలో ఉన్నారని అన్నారు. కనీసం సెల్ టవర్ క్రింద కూర్చున్నా సిగ్నల్స్ పనిచేసే పరిస్థితి లేదు ప్రభుత్వ కార్యాలయాలు సైతం నెట్ పనిచేయక ఉద్యోగస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారనీ తెలిపారు. టవర్లు పెట్టిన కంపెనీలు వాటికి బాధ్యులను ఇక్కడ ఉంచకపోవడం ఏమిటి అని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని అన్నారు. సెల్ సిగ్నల్స్అన్నా ఇవ్వండి లేదా టవర్లు అన్నా తీసివేయండి పనిచేయని సెల్ ఫోన్ టవర్స్ తో ప్రజల జేబులకు నెల నెలా చిల్లు పడటం తప్ప ఉపయోగం ఏమిటని పేర్కొన్నారు. సిగ్నల్స్ ఇవ్వకపోతే త్వరలోనే అన్ని టవర్ల వద్ద భారీ ఎత్తున మండల వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు, ఎంపీటీసీ పూనెం.ప్రదీప్ కుమార్, మండల కమిటీ సభ్యులు పొడియం శ్రీరామమూర్తి, పంకు సత్తిబాబు, గుండుపూడి లక్ష్మణరావు, వడ్లది రమేష్ , పులి. బొజ్జి, తొండం.రాజు, సీరపు తాతబాబు, కమ్మ చిచ్చు సత్యనారాయణ, కారం సుందరయ్య, తుర్రం బాబురావు, కారం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రేఖపల్లి అంబేద్కర్ కాలనీ వాసులు ఎవరు పార్టీ మారలేదు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలం రేఖపల్లి పంచాయతీ అంబేద్కర్ కాలనీ మా పార్టీ లోకి వస్తున్నారని కొంతమంది చెప్పుకుంటున్నారు, ప్రచారం చేసుకుంటున్నారు అంతే తప్ప మా ఎస్సీ కాలనీ వాసులు ఎవరు పార్టీ మారలేదు అని కాలని వాసులు ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పిస్తామని కొంతమంది మా పార్టీలోకి వస్తే ఆర్ అండ్ ఇప్పిస్తామని చెప్తున్నారు, అంతే తప్ప మా కాలనీ నుంచి వేరే పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదని గ్రామం మొత్తం సమావేశం ఏర్పాటు చేసుకొని కొంతమంది మన మధ్యలో చిచ్చుపెట్టి వాళ్ల పార్టీలోకి మనల్ని జాయిన్ చేసుకోవాలని చూస్తున్నారు, అవి వాళ్ళ కలలు మాత్రమే తప్ప అలాంటిది అంటూ జరగదు అని మా కాలనీ నుంచి తెలియజేస్తున్నాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కాలనీ గ్రామ పెద్దలు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, చీమల కాంతారావు, మాచర్ల వెంగళరావు, చీమల వెంకన్న, చీమల వెంకటేశ్వర్లు, మాచర్ల రాములు,గోలి కన్నయ్య, చీమల చినబాబు, వరక వెంకటేశ్వర్లు, ఎస్సీ కాలనీ యూత్ మాచర్ల రిషి కుమార్, వరక రాజేంద్ర, చీమల భవాని శంకర్, నూనె రవీంద్ర,వరక రాహుల్, చీమల రంజిత్. చలికాని వీరబాబు,నాగు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజకి ఘనంగా నివాళులు



(పెన్‌పోరాటం)జగ్గంపేట

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు రాజు 128 జయంతి సందర్భంగా జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామంలో అల్లూరి విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం జిల్లా నాయకులు కర్నాకుల రామలింగేశ్వరావు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రజలపై పెను భారాలు మోపుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై అల్లూరి పోరాట స్ఫూర్తితో యువత పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన నేటికి పేదోడికి ఉండటాని సెంటు స్థలం కరువైందని ఆయన విమర్శించారు. భూస్వాముల,పాలక వర్గాల కబంద హస్తాలలో బంది అయిన వేలాది ఎకరాల పోరంబోకు,మిగులు,దేవదాయ భూములు నిరుపేదలకు దక్కే వరకు రాజీలేని పోరాటం కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాన్,సెబాస్టియన్ రాజు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపివేయాలి

## అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా కర్నాకుల డిమాండ్

ప్రజాభూమి, కిర్లంపూడి



బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన, ఆదివాసీల కోసం, గిరిజన హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేయడం జరిగింది .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకులు వీరాంజనేయులు మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు ఎవరికోసం అయితే పోరాటం చేసి అడవి సంపదను కాపాడుకుంటూ వచ్చాడో అలాంటి గిరిజనులను, అమాయక ప్రజలను ఆపరేషన్ కగార్ పేరుతో చంపి వేస్తున్నారని ఆయన విమర్శించారు. ఆపరేషన్ కగార్ అనేది కేవలం అడవి సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడానికే ప్రధాన కారణమని ఆయన అన్నారు. తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేసి,మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని అయిన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అల్లూరి విగ్రహం వద్ద ఉన్న కర్నాకుల తల్లి,తండ్రుల విగ్రహాలకు కర్నాకుల రామలింగేశ్వరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బి. రమేష్,PDSU(v) రాష్ట్ర కార్యదర్శి కే. సతీష్, ఎ ఐ ఎఫ్ టి యూ జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, డాన్ శ్రీను, కర్నాకుల సూరిబాబు, తోట వెంకన్న,కర్రీ కుట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

## -ఆర్టీసీ డిపో ఎదుట ఎంప్లాయిస్ యూనియన్ నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆర్టీసీ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారానికి ఎంప్లాయిస్ యూనియన్ యూనియన్ అంకితభావంతో పనిచేస్తుందని ఆ యూనియన్ డిపో కార్యదర్శి మల్లికార్జున, రీజనల్ కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం డిపో, గ్యారేజ్ కార్మికులు డిపో ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆర్టీసీలో నూతనంగా ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించడం మంచిదేనన్నారు. అయితే ఆయా బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి సంస్థకు అప్పగించి కార్మికులతో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా డి ఎ బకాయిలతోపాటు 11వ పిఆర్ సి అరియర్స్ మంజూరు చేయాలన్నారు. 1/2019 సర్క్యులర్ ను యధాతథంగా అమలు చేయడం వల్ల ఆర్టీసీ లో పనిచేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్ లపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. పాత పద్ధతిలోని ప్రమోషన్లను కల్పించడంతోపాటు వైద్య విధానాన్ని కూడా పాత పద్ధతిలోనే అమలు చేయాలన్నారు. దీనికి తోడు కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి అందివ్వాలన్నారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సహాయ కార్యదర్శి జీవీ లక్ష్మి, గ్యారేజీ అధ్యక్షులు ఎన్.ఏ. నారాయణ, డిపో నాయకులు రూపేంద్ర, శ్రీనివాసులు, అంజినప్ప, పోతిరెడ్డి, ఫక్రుద్దీన్, విగ్నేశ్వర, హనుమంత రెడ్డి, హెచ్ఎన్ మూర్తి, వెంకటేశులు, ఓంకార మూర్తి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కూటమితోనే సాధ్యం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అభివృద్ధి, ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపి నేతలు పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం రూరల్ మండలంలోని చలివెందుల పంచాయతీలో 'సుపరిపాలన లో తొలి అడుగు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంపై వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అంటేనే సంక్షేమానికి మారుపేరన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని సైతం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించేందుకు ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేసేందుకు గ్రామాల్లోని పార్టీ శ్రేణులు ముందుకు రావాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారందరికీ తప్పనిసరిగా అధిష్టానం గుర్తింపు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు, హిందూపురం రూరల్ మండలం అధ్యక్షులు హెచ్ఎన్ రాము, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్ కుమార్, మాజీ జడ్పీటీసీ ఆదినారాయణ, అరుణాచలరెడ్డి, ఐటీడీపి అధ్యక్షులు రామాంజినేయులు, క్లస్టర్ ఇంచార్జి ప్రదీప్, చిన్నారెడ్డి, శివ శంకర్ రెడ్డి, నారాయణప్ప, నరసింహులు, చాంద్ బాషా, వీరాంజి, పాపన్న, రషీద్, శంకర్, శ్రీరాములు, సర్పంచ్ లు మంజు, చక్కిరప్ప, హనుమంతు, క్రిష్టారెడ్డి, రామకృష్ణా రెడ్డి, మాజీ ఎంపీటీసీ లు రామకృష్ణ, అంజి, ప్రకాష్, మదన్ గోపాల్ రెడ్డి, అంజిన రెడ్డి, వెంకటరామ రెడ్డి, నారాయణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10న విద్యారంగ సమస్యలపై చలో విజయవాడ

**-7న జిల్లా కేంద్రాల్లో నిరసన**

**-పిడిఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పిడిఎస్ యూ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ విద్యార్థి సంఘం శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు బాబావలి పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 7వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పిడిఎస్ యూ నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు అన్నింటిని తక్షణమే భర్తీ చేయాలని, సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్,మెస్ చార్జీలను పెంచాలని, నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి భగత్, జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర, పట్టణ నాయకులు మహేష్, నరసింహ, కిరణ్, సురేష్, గోవిందా, చరణ్, నరేష్ ధనుంజయ్, భరత్ పాల్గొన్నారు.

# రెన్యూ ప్రాజెక్టుకు స్వచ్ఛందంగా భూములివ్వండి.. రైతులకు జవాబుదారీగా నేనుంటా..!

**- బేతాపల్లి గ్రామ రైతులకు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం భరోసా**

ప్రజా భూమి, గుంతకల్లు ప్రతినిధి (గుత్తి):



కరువుకు నిలయంగా మారిన అనంతపురం జిల్లా గుత్తి ప్రాంతంలో గతంలో కనీ వినీ ఎరుగని రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో రెన్యూ కంపెనీ ఏర్పాటు శుభ పరిణామం అని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. రైతులు ఎలాంటి అపోహలకు పోకుండా రెన్యు ప్రాజెక్టుకు తమ భూములను స్వచ్ఛందంగా ఇవ్వాలని.. భూములు ఇచ్చిన రైతులకు తాను జవాబుదారీగా వ్యవహరిస్తానని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం భరోసా ఇచ్చారు.స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం గుంతకల్లు నియోజకవర్గం,గుత్తి మండలం, బేతాపల్లి గ్రామంలో రెవిన్యూ తదితర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గ్రామ రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బేతాపల్లి గ్రామానికి రెన్యూ అనే అతి పెద్ద కంపెనీ రావడం రైతులకు ఉపయోగకరమన్నారు బేతాపల్లి గ్రామ రైతులు ఈ ప్రాజెక్టు కోసం స్వచ్ఛందంగా భూములు ఇవ్వాలని కోరారు. ఇలాంటి అపోహలకు తావివ్వకుండా రెన్యూ కంపెనీకి భూములను అప్పగించాలని భరోసా ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ప్రారంభమైతే పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ రోజు భూములు ఇవ్వడానికి సంకోచిస్తే మన పిల్లల భవిష్యత్తు మనమే నాశనం చేసుకున్న వారవుతామన్నారు. ఈ ప్రాజెక్టు గురించి రైతులకు అపోహలు సృష్టించే వారు స్పష్టమైన ఆధారాలను చూపాలని.. రైతులకు మేలు జరిగే పనులకు అడ్డొస్తే తాటతీస్తా..! అని హెచ్చరించారు. గ్రామ రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా కాపాడుకునే బాధ్యత తనదే అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్, గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీ ఎస్ శ్రీనివాస్, గుత్తి తహశీల్దారు పుణ్యవతి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్లూరి జీవితం ఆదర్శనీయంపలువురు వక్తల వెల్లడి

**అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జెసి శర్మ**

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి



అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ భవన్ నందు శుక్రవారం ఉదయం జిల్లా గిరిజన సంక్షేమ పర్యటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముందుగా గిరిజన పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రార్థన గీతం ఆలాపన జరిగింది. అనంతరం ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి అల్లూరి చిత్రపటానికి పుష్పాంజలి చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సవాధ్యక్షులు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు అన్నది ఒక పేరు కాదని అది ఒక సమూహ శక్తి, స్వతంత్ర సంగ్రామ భేరి అని పేర్కొన్నారు. తెల్లవారి బానిస సంకెళ్లకు వ్యతిరేకంగా మొదట పోరాటం చేసిన వీరుడు సీతారామరాజు అన్నారు. ఆ మన్యం వీరుని స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు పెద్ద పీట వేస్తోందన్నారు. ఎంపీ నిధుల్లో 25 లక్షలరూపాయలు కచ్చితంగా వారికి ఖర్చు పెట్టేలా ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సింగనమల నియోజకవర్గం లోని బుక్కరాయసముద్రంలో రూ.4 కోట్లతో గురుకుల పాఠశాల నిర్మాణం చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే అనంతపురం నగరపాలక సంస్థలో ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పలువురు గిరిజన సంఘాల ప్రతినిధులు తనను కోరారని ఈ అంశంలో వచ్చే కౌన్సిల్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. విద్యార్థులకు అదనంగా గురుకుల పాఠశాలలో సీట్లు పెంచాలని విజ్ఞప్తి చేశారని.. ఈ విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సీట్లు పెంచేలా చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాటాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితం మనందరికీ ఒక గర్వకారణమే కాక ఒక మార్గదర్శక శిఖరంగా నిలుస్తోందని అని అన్నారు. తన పార్లమెంట్ పరిధిలో ఉన్న గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన మేరకు చర్యలు తీసుకొని గిరిజన అభ్యున్నతికి కృషి చేస్తామని ఎంపీ తెలిపారు. సింగనమల నియోజకవర్గం లోని బుక్కరాయ సముద్రం మండల పరిధిలో గిరిజనుల విద్యార్థుల కోసం ఎంపీ నిధుల ద్వారా సుమారు రూ.4 కోట్ల తో నూతనంగా గురుకుల పాఠశాల నిర్మాణం పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా గిరిజన సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన మహనీయుడని కలెక్టర్ తెలిపారు. గిరిజనుల ప్రజల సంక్షేమం, అభివృద్ధి తో పాటు హక్కుల సాధనకు అల్లూరి సీతారామరాజు చేసిన సేవలు ఎన లేనివని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ మాట్లాడుతూ నిత్యం ధ్యానం పూజలతో జీవన శైలి ని కొనసాగిస్తూ గొప్ప స్వాతంత్ర సమరయోధుడిగా అవతరించారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అనంతరం వివిధ సంఘాలకు చెందిన ప్రతినిధులు కార్పొరేషన్ డైరెక్టర్లు కూడా అల్లూరి సీతారామరాజు జాతికి చేసిన సేవలు గురించి వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన అనంతపురం గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన స్నేహలత విద్యార్థిని అల్లూరి సీతారామరాజు వేషధారణ పాత్ర ఆహుతలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డీఆర్వో మలోలా, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు, పర్యాటకశాఖ అధికారి జయ కుమార్, గిరిజన పాఠశాలల విద్యార్థులు వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, వన్నూరప్ప, నెట్టెం బాలకృష్ణ, దాదా ఖలందర్, ఇస్మాయిల్, ఈడిగ నాగభూషణం, వేలూరు మారుతి నాయుడు, డాక్టర్ హరి, మనోహర్, రామకృష్ణ, పలువురు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల ప్రతినిధులు, విజిలెన్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సత్య కుమార్ యాదవ్ ప్రేరణతో యువతలో జాతీయ స్ఫూర్తి పెరుగుతోంది

**విద్యార్థి హక్కుల కోసం 77 ఏళ్లపాటు పోరాడిన ఏబీవీపీ ఘనగాథకు సాక్ష్యంగా ధర్మవరంలో శోభాయాత్ర**

**మంత్రి కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు**

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



జూన్ 4వ తేదీన జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మవరం పట్టణంలో శోభాయాత్ర ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన వీధులపై మూడు వేల మందికిపైగా విద్యార్థులు జెండాలతో,పెద్ద ఎత్తున నినాదాలతో విద్యార్థుల సమూహంతో ధర్మవరం పట్టణం సందడిగా మారింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ఏబీవీపీ 77 సంవత్సరాల విజయ ప్రస్థానంలో విద్యార్థి హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించింది. విద్యార్థి సమస్యలు ఉన్న ప్రతి చోటా పరిషత్ చైతన్యాన్ని చూపింది. విద్యార్థులు దేశ భవితవ్యానికి మూలస్తంభాలుగా మారాలన్న దిశగా ఏబీవీపీ చేస్తున్న కృషి అభినందనీయం అని తెలిపారు. అలాగే,ఎమర్జెన్సీ సమయంలో దేశంలో చీకటి పాలన ఏర్పడినప్పుడు, ఏబీవీపీ కార్యకర్తలు దేశంలోని స్వేచ్ఛా విలువల కోసం కారాగార జీవితాలను అనుభవించారని, అటువంటి త్యాగాల వల్లే ఈ సంస్థకు ఒక ప్రత్యేక స్థానం వచ్చిందన్నారు. ఈ సందర్భంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ విద్యార్థి శక్తికి ఎంత ప్రాధాన్యత ఇస్తారో గుర్తు చేస్తూ,సత్య కుమార్ యాదవ్ దేశభక్తి,యువజన శక్తిని ప్రోత్సహించే దిశగా పనిచేస్తున్నారు. ఆయన ప్రేరణతో ఎంతోమంది యువత దేశ సేవలోకి వస్తున్నారు. విద్య, ఆరోగ్యం రంగాల్లో ఆయన తీసుకుంటున్న చర్యలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి అని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,నగర సంయుక్త కార్యదర్శి గిరి,ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వాసుదేవ్, ఏబీవీపీ నాయకులు రాజేష్, విష్ణు,శశి,చరణ్, దయా,తరుణ్, పూర్వ ఏబీవీపీ కార్యకర్తలు, బీజేవైఎం నాయకులు మహేష్,పట్టణ, మండలాల అధ్యక్షులు మరియు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత లక్ష్యసాధన దిశగా ముందుకెళ్లాలి

**-మెగా జాబ్ మేళాలో 140 మందికి ఉద్యోగ అవకాశాలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పనిచేస్తే ఎంతటి కష్టతరమైన పనికూడా విజయవంతం అవుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి పేర్కొన్నారు. శుక్రవారం ఎన్.ఎస్.పి.ఆర్ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు 15 ప్రైవేట్ కంపెనీలు హాజరై అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాల కోసం ఎంపిక చేసుకున్నాయి. ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.యమ్. ప్రగతి, నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ మాట్లాడుతూ, నియోజక వర్గంలో నైపుణ్య శిక్షణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగిందన్నారు. చదువుతో పాటు ప్రతి ఒక్కరిలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో స్కిల్ హబ్ సెంటర్ ను ఏర్పాటు చేశామని, అక్కడ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టతరమైన పనికూడా విజయవంతం అవుతుందన్నారు. ఆ దిశగా ఉద్యోగం విషయంలో కూడా యువత పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. జీవితంలో ఏదైనా సాధించాలనే తపన, లక్ష్యం ఉండాలని సూచించారు. జీవితంలో స్థిరపడాలనే లక్ష్యం ఉండాలన్నారు. పనిచేసే కంపెనీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. కొంత కాలం కష్టపడితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. నైపుణ్యాలు పెంపొందించుకుంటే మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ జాబ్ మేళా కు 328 మంది హాజరువ్వగా 140 మంది యువతీ, యువకులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, నైపుణ్య అభివృద్ధి సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాడుతాం: ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేంత వరకు తాము పెద్ద ఎత్తున పోరాడుతామని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు నాగార్జున రెడ్డి , డిపో కార్యదర్శి ముస్తఫా తెలిపారు. అనంతరం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై గల వ్యక్తి వీటిని యాజమాన్యం అటు ప్రభుత్వము తక్షణమే పరిష్కరించాలన్న డిమాండ్ తో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన డిమాండ్లలో పదోన్నతులను వెంటనే అమలు చేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సొంతముగా కొనుగోలు చేసి ఆర్టీసీ నే వాటిని అమలుపరచాలని తెలిపారు. ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సిబ్బందితోనే నడపాలని, అదేవిధంగా బస్సుల నిర్వహణ కొరకు డిపో ప్రైవేట్ ఆపరేటర్లకు లీజుకు ఇచ్చే విధానాన్ని విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. డబుల్ డ్యూటీ చేస్తున్న ఉద్యోగులకు డిడి అమౌంటు వెంటనే పెంచాలని,ఈహెచ్ ద్వారా వైద్య సౌకర్యాలు పాత పద్ధతుల్లోనే వైద్య సౌకర్యాలు అందించాలని, సర్కులర్ నెంబర్ పిడి 1/2019 అమలు చేయుటకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసి అమలు జరిగేలా చూడాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న మూవింగ్ యావరేజ్ చెల్లించాలని,కాలం చెల్లిన బస్సులకు బ్రేక్ డౌన్ కు గ్యారేజీ సిబ్బందిని బాధ్యులను చేసి అక్రమంగా పనిష్మెంట్ ఇస్తున్న విధానాన్ని వెంటనే అరికట్టాలని తెలిపారు. 12వ పిఆర్సి కమిషన్ ను నియమించి ఎన్నిక ముందు ఇచ్చిన హామీ మేరకు ఐఆర్ ప్రకటించాలని తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 18 డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, లేనియెడల దశలవారీగా మా పోరాటాలను చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ జాయింట్ కార్యదర్శి నరసింహులు, ప్రచార కార్యదర్శి బుల్ల ఆదినారాయణ ,పెద్దక్క అరుణమ్మ, గ్యారేజ్ కార్యదర్శి మల్లికార్జున, సుధాకర్,బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ లక్ష్మన్న తో పాటు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# చంద్రన్న మాట.. సంక్షేమ బాట

**- బేతాపల్లి గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి(గుత్తి) :



సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ.. ప్రజల వద్దకు ప్రతి సంక్షేమ కార్యక్రమాలు తీసుకెళ్తూ.. 'చంద్రన్న మాట.. సంక్షేమ బాట'గా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన కొనసాగిస్తోందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం, గుత్తి మండలం, బేతాపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుత్తి మండల, బేతాపల్లి గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా పేరుతో కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సామాజిక భద్రతా పింఛన్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆర్థిక పరంగా ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ఆశీర్వాదాలు పొందుతున్నారన్నారు. అలాగే పల్లె పండుగ పేరుతో రోడ్లలో గుంతల పూడిక కార్యక్రమం కూడా చేపట్టారన్నారు. నిరుద్యోగ యువతకు డీఎస్సీ, నాణ్యమైన కంపెనీల ద్వారా యువతకు భవిష్యత్తు ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు గుత్తి పట్టణ, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాసర్ల దొడ్డి బీట్లో ప్రొటెక్షన్ వాచర్ పై ఎలుగుబంటి దాడి..

ప్రజా భూమి ఒంటిమిట్ట:



మండల పరిధిలోని చింతరాజుపల్లి అటవీ ప్రాంతంలో గల దాసర్లదొడ్డి బేస్ క్యాంప్ సమీపంలో విధులు నిర్వహిస్తున్న అటవీ శాఖ ప్రొటెక్షన్ వాచర్ బొడ్డే వెంకటయ్య (48)పై ఎలుగుబంటి దాడి చేసింది. చింతరాజుపల్లి అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నాగు నాయక్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి చింతరాజుపల్లి పరిధిలోని దాసర్లదొడ్డి వద్ద జరుగుతున్న బేస్ క్యాంపు నిర్వహిస్తున్న ఐదు మంది ప్రొటెక్షన్ వాచర్ల లో ఒకరైన బొడ్డే వెంకటయ్య పై రెండు ఎలుగుబంటి పిల్లలను ప్రసవించిన ఎలుగుబంటి దాడి చేసింది. ఎలుగుబంటి దాడి చేసిన వెంటనే అక్కడే ఉన్న బీట్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం తో కలిసి మిగిలిన ప్రొటెక్షన్ వాచర్లు ముగ్గురు ఎలుగుబంటిని చెదరగొట్టారు. ఈ దాడిలో వెంకటయ్య కుడి మోకాలు తీవ్రంగా గాయపడింది. రక్తస్రావం కావడంతో దీంతో అక్కడే ఉన్న ఎఫ్ బి ఓ సుబ్రమణ్యం ఒంటిమిట్ట అటవీశాఖ కార్యాలయానికి సమాచారం అందించగా, అటవీ శాఖ వాహనంలో వెంకటయ్యను ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి, అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం 108 వాహనం సహాయంతో కడప రిమ్స్కు తరలించారు ప్రస్తుతం ఎలుగుబంటి దాడిలో గాయపడిన వెంకటయ్య ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.



## మండలం నూతనతహసిల్దార్ గా టి.రెడ్డి లక్ష్మి.బాధ్యతలు

ప్రజాభూమి ,వేముల

మండలంలోని ముందు ఉన్నటువంటి తహసిల్దార్ ఎం ఇందిరారాణి రిటైర్మెంట్ కావడంతో నూతన తహ సిల్దార్ గా టి.రెడ్డి లక్ష్మి. బాధ్యతలు స్వీకరించారు వీరు ముందు పులివెందుల రెవిన్యూ డివిజనల్ కార్యాలయం నందు డిప్యూటీ తహసిల్దారుగా పనిచేస్తూ ప్రమోషన్ మీద వేముల మండల తహసిల్దారుగా నియమితులు అయ్యారు

## వివేకానందుడి జీవితం ప్రతి విద్యార్థికి మార్గదర్శకం- పెద్దకొత్తపల్లి హెడ్మాస్టర్ గీత

### వివేకానందుడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోండి-హరినాథ్ రెడ్డి

ప్రజాభూమి ఒంటిమిట్ట:



యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తంగా చాటి చెప్పిన చైతన్య మూర్తి, సనాతన ధర్మ గౌరవాన్ని ప్రపంచ దేశాలకు తెలియజెప్పిన మహా యోగి స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పెద్దకొత్తపల్లిలో ఘనంగా నివాళులు అర్పించారు. స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం వివేకానంద జీవిత సందేశాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. యువతలో తత్వచింతన, దేశభక్తి, సేవా భావాన్ని పెంపొందించడంలో వివేకానంద దారి చూపించిన మార్గం గురించి చిన్నారులకు అవగాహన కల్పించారు. స్కూల్ హెడ్ టీచర్ ఎల్. గీత మాట్లాడుతూ, "వివేకానంద జీవితం ప్రతి విద్యార్థికి మార్గదర్శకంగా నిలుస్తుంది. విద్యతోపాటు ఆచరణలో నైతిక విలువలు అలవర్చుకోవాలి" అని సూచించారు. సహ ఉపాధ్యాయులు ఎన్. హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ, "స్వామి వివేకానంద పేదల కోసం, సమాజం కోసం శ్రమించి, ధైర్యం, జ్ఞానం, ఆత్మవిశ్వాసం కలిగిన యోధుడిగా నిలిచారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని స్వామి వివేకానంద జయంతి సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రతిజ్ఞచేశారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### డిపో ఎదుట ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా


ప్రజాభూమి, పులివెందుల



ఆర్టీసీ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో కడప రీజినల్ కార్యదర్శి శ్రీరామమూర్తి, డిపో అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పాల్గొని సమస్యలు త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతి వెంటనే కల్పించాలని, విద్యుత్ బస్సులు ఆర్టీసీ ద్వారా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. కాలం చెల్లిన బస్సులను తొలగించి కొత్త బస్సులను వెంటనే ఏర్పాటు చేసి, ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాడ్యుటి లీవ్ ఎన్కాష్మెంట్లు తక్షణ మే చెల్లించాలన్నారు. పాత పద్ధతుల్లోనే రిఫరల్ ఆసుపత్రుల ద్వారా వైద్య సౌకర్యాలు అందించాల ని అవుట్ సోర్స్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు ఆర్టీసీ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## శ్రీ వాసవి మాతకు గోరింటాకు పూజ

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆషాఢమాసం పురస్కరించుకుని శుక్రవారం ఆలయంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో శ్రీ వాసవి మాతకు గోరింటాకు పూజ నిర్వహించినట్లు ఆర్యవైశ్య మహిళామండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ తెలిపారు. ఆమె మాట్లాడుతూ గోరింటాకు పూజ అంటే సాధారణంగా శుక్రవారం నాడు స్త్రీలు గోరింటాకు పెట్టుకుని, ఆకు పూజించడం ఒక సంప్రదాయమని తెలిపారు. ఇది ఆరోగ్యం, శ్రేయస్సు కోసం, అలాగే ఇంటిలోని ప్రతికూల శక్తులను తొలగించడానికి ఈ పూజ చేస్తారని తెలిపారు. అనంతరం భక్తి శ్రద్ధలతో ఆలయంలో గర్భగుడి చుట్టూ వాసవి మాతా ప్రాకారోత్సవం నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా ఆలయంలో ఆర్యవైశ్య మహిళలు శ్రీ వాసవి మాతా అష్టోత్తరం, శ్రీలక్ష్మీ మాత అష్టోత్తరం, శ్రీ వెంకటేశ్వర స్వామి అష్టోత్తరం, శ్రీ లలితా సహస్రనామం, అలాగే వారాహి నవరాత్రుల్లో తొమ్మిదవ రోజు సందర్భంగా వారాహిమాత కవచం పఠనం, వారాహి నామాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కాపుల కొదమ సింహం వంగవీటి మోహన రంగా

ప్రజాభూమి, వేంపల్లె



బెజవాడ బెబ్బులి, కాపుల కొదమ సింహం వంగవీటి మోహన రంగా అని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ అన్నారు. శుక్రవారం వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా స్థానిక పట్టణంలోని అమ్మ అనాధ వృద్ధాశ్రమం లో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ పేదలకు భూ పంపిణీ చేయాలని సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన వీరుడు మోహన్ రంగా కొనియాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో కాపుల రాజకీయ ఎదుగుదలకు, సమైక్యతకు ఉద్యమాలు చేసిన ఘనత వంగవీటి మోహన రంగా దేనని గుర్తు చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని రవిశంకర్ కోరారు.

# తలుపు తట్టి...ప్రభుత్వ విజయాలను గడప గడపకు

### సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



కూటమి ప్రభుత్వ విజయాలను తలుపు తట్టి గడపగడపకు వివరించడమే సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం అని పులివెందుల నియోజక వర్గం ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బీటెక్ రవి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అహెూబిలాపురం, అన్నా క్యాంటీన్ తదితర ప్రాంతాలలో బీటెక్ రవి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలతో కలిసి సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వృద్ధులను మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కరపత్రాలను అందజేసి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం ఏర్పాటు కాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలలో భాగంగా మొదటగా రాష్ట్రంలో పింఛన్ల పండగ నెలకొందని, ఇచ్చిన హామీలలో ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుం దన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికి తల్లికి వందనం పథకం ద్వారా నగదు తల్లి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లతో మహిళల్లో ఆనందం వెల్లి విరుస్తుందన్నారు. తొందరలోనే నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందుబాటులోకి కూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందన్నారు. ప్రజలలో కూటమిపై అపార మైన నమ్మకం కలిగిందన్నారు. కూటమి ప్రభుత్వ విజయాలను తలుపు తట్టి ప్రజలకు వివరించేందు కు ప్రభుత్వం సుపరి పాలనకు తొలి అడుగుకార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, అక్కులు గారి విజయకుమార్ రెడ్డి, కాశీంవల్లి, బాబా ఫక్రుద్దీన్, అంబకపల్లి మునయ్య, అక్రమ్ భాష, తదితర టిడిపి నాయకు లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణానికి ఖరీదు రూ. 3 లక్షలా - వైద్యం వికటించి వ్యక్తి మృతి

### ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన

ప్రజాభూమి, పులివెందుల



వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందగా అతని బంధువులు ఆందోళన చేయడంతో ప్రాణానికి మూడు లక్షలు ఇచ్చి పెద్ద మనుషులు పంచాయతీ చేసిన వైనం పులివెందులలో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ప్రైవేట్ ఆసుపత్రికి వస్తే వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందినట్లు బంధువులు ఆరోపించారు. గురువారం సాయంత్రం తొండూరు మండలం సైదాపురం గ్రామానికి చెందిన సండడి లక్ష్మీనారాయణ రెడ్డి, కిరణ్ కుమార్ తో కలిసి ద్విచక్ర వాహనం లో పులివెందులకు వస్తుండగా మార్గమధ్యంలో బైకు అదుపుతప్పి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో లక్ష్మీనారాయణ రెడ్డికి తీవ్ర గాయాలు కాగా కిరణ్ కుమార్ కు స్వల్ప గాయాలు తగిలాయి. అయితే తీవ్రంగా గాయపడ్డ లక్ష్మి నారాయణరెడ్డిని పులివెందుల పట్టణంలోని స్థానిక బైపాస్ రోడ్డులో గల ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో తీవ్రంగా గాయప డ్డ వ్యక్తికి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందడం జరిగింది. చికిత్స కోసం ఆసుపత్రి సిబ్బంది కీ వేల రూపాయలు కట్టామని పరిస్థితి విషమంగా ఉన్న పెద్ద ఆస్పత్రులకు పంపించకుండా చికిత్స చేయడం వలనే లక్ష్మీనారాయణ రెడ్డి మృతి చెందినట్లు బంధువులు ఆరోపించారు. మృతు ని బంధువులు ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. దీంతో పెద్దమనుషులు పంచాయతీ చేసి మూడు లక్షల రూపాయలు ఇప్పించి ఆందోళన విరింప చేసినట్లు తెలుస్తుం ది. ఈ సంఘటనపై డాక్టర్ వెంకటేష్ నాయక్ ను వివరణ కోరగా సరైన వైద్యం చేయడం జరిగిందని తీవ్ర గాయాలు కావడం వల్ల అప్పటి ఆసుపత్రికి చేరే సమయానికే పరిస్థితి విషమంగా ఉన్నదని బంధువులకు తెలియజేయడం జరిగిందని వివరణ ఇచ్చారు. ఏది ఏమైనప్పటికీ మనిషి ప్రాణానికి విలువ కట్టడం అనేది పలువురు విమర్శిస్తున్నారు.

# పేద విద్యార్థులకు వైద్య, విద్యకు దూరం చేసే ఈ కూటమి ప్రభుత్వం

### కుట్రలు కుతంత్రాలకు తక్షణమే స్వస్తి పలకాలని డిమాండ్

### వైఎస్ఆర్సిపి యువ నాయకులు సాయి దత్త,రామ్ లక్ష్మణ్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు పులివెం దులలో ఉన్నటువంటి మెడికల్ కాలేజీని విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త , విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి , నియోజకవర్గ యూత్ ఇన్చార్జి రామ్ లక్ష్మణ్ రెడ్డి ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సందీప్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి నిలవర్ధన్ రెడ్డి, విద్యార్థి విభాగం కడప నగర అధ్యక్షులు శివారెడ్డి, కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి ల ఆధ్వర్యం లో మెడికల్ కాలేజీ ని శుక్రవారం సందర్శించి విద్యార్థులకు జరుగుతున్న అన్యాయం వారు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ 40 సంవత్సరాలు ఇండస్ట్రీ కదా అందుకే పీపీపీ అని కొత్త పాట పడటం ప్రారంభించారు...పీపీపీ విధనం అమలు చేయడం వలన కొన్ని వందల మంది మెరిట్ విద్యార్థులు ఎంబిబిఎస్ కి దూరమవుతారు అన్నారు.కూటమి ప్రభుత్వం లో కీలక నేత గా ఉన్నటువంటి మన విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ 100% ప్రభుత్వ కళాశాలలుగా కొనసాగిస్తా అని విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది అన్నారు. కూటమి ప్రభుత్వం నారాయణ మెడికల్ కాలేజీ వంటి ప్రవేట్ సంస్థలకు దోచి పెట్టడానికి ఈ పీపీపీ విధానాన్ని తీసుకొని వచ్చారు అని అందరికి తెలుసు అన్నా రు. అదే విధంగా ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా మాకు మెడికల్ సీట్లు కావాలి అని అడుగుతుంది కాని కూటమి ప్రభుత్వం మాత్రం దయచేసి మాకు సీట్ లు వద్దు అని కేంద్ర ప్రభుత్వా నికి లేఖ రాసిన ఘనత కూటమి ప్రభుత్వం కి దక్కింది అన్నారు. ఇంతటి సిగ్గు చేటు ఇంకొకటి ఉంటుందా అని మేము అడుగుతున్నాం అని వారు ప్రశ్నించారు. పేద విద్యార్థులకు వైద్య విద్య ను దూరం చేస్తే మాత్రం మేము చూస్తూ ఊరుకోము అన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాయడం మానుకోవాలి అని వైస్సార్సీపీ విద్యార్థి విభాగం నుండి మేము డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కడప నగర ఉపాధ్యక్షులు జబ్బార్,విష్ణు,శ్రీకాంత్,రవి, శేఖర్ , పవన్, ఉపేంద్ర, నజీర్,నీళ్ళు,మహేష్, చిన్న,తేజ,అప్పాస్వామి పాల్గొన్నారు.

## పులివెందుల నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

### రైతులకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### సమీక్ష సమావేశంలో బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని, రైతులకు మేలు చేయడ మే ఓటమి ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని పులివెం దుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బిటెక్ రవి అన్నారు శుక్రవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఆయన ప్రత్యేక అధికారి రాజ్యలక్ష్మి తో కలిసి నియోజకవర్గంలోని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన పులివెందుల నియోజక వర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రత్యేక అధికారి రాజ్యలక్ష్మి కి వివరించారు. అనంతరం వ్యవసాయ రంగాన్ని,హార్టికల్చర్ ను పెంపొందించి. వ్యవసాయ రంగానికి సంబంధించిన పరిశ్రమలు,కోల్డ్ స్టోరేజ్ లు,పల్ప్ ఇండస్ట్రీల తీసు కువచ్చే విదంగా అందరం కలిసి కృషి చేద్దామని అధికారులతో చర్చించారు. అలాగె రైతులకు మద్దతు ధరలు పెరిగేలా పటిష్ట చర్యలు తీసుకో వాలని సంబంధించిన సీజన్లో పంటలు వేసేలా రైతులను సమాయత్తం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే కూటమి ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన పి 4 మోడల్ గురించి అలాగే పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి ఆరు అధికారులతో కలిసి ప్రణాళికల రూపొందించారు. పులివెందుల నియోజకవర్గంలోని అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దృష్టికి తీసుకెళ్లామని ఆయన సానుకూలంగా స్పందించాడని బీటెక్ రవి తెలియజేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం ప్రజా దర్బార్, సుపరిపాలనలో తొలి అడుగు ఇంటిఇం టికీ ప్రచారంలో భాగంగా ప్రజలు అందజేసిన అర్జీలను పరిష్కరించాలని బీటెక్ రవి అధికారుల కు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిషర్లకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన విప్లవకారుడు అల్లూరి

ప్రజాభూమి, పులివెందుల




బ్రిటీషర్లకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన విప్లవ విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు అని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీని వాసులు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరు సీతారామరాజు చిత్రపటానికి పూలమా లవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు మాట్లాడుతూ భారత స్వాతంత్రం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు,అగ్గిపిడుగు అల్లూరు సీతారామ రాజు అన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.బాల నారాయణ మాట్లాడుతూ మన్యము ప్రజల హక్కుల కోసం,స్వాతంత్రం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులో ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి అని అయన అన్నారు.రెండేళ్ల పాటు బ్రిటీషర్లకు కంటిమీద కునుకు లేకుండా చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డా.యు.శ్రీనిత,ఎన్.శ్రీనివాసులు రెడ్డి,డా.ఎస్. సుగుణ, డా. కె.విజయలక్ష్మి, డాక్టర్ రాధిక,జనార్ధన,వాణి,గంగిరెడ్డి,హేమ మహేంద్ర, గౌతమి,సృజన, రమీజా,లిఖిత మస్తాన్ బి, అధ్యాప కేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యం నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అరుణ్ కుమార్ ను వెంటనే అరెస్టు చేయాలి..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ కి చెందిన అజయ్ కుమార్ కేవలం కులం పేరు అడ్డుపెట్టుకుని, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అతన్ని వెంటనే అరెస్ట్ చేయాలని, చంద్రగిరి మండలం దళిత సంఘాలు నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి ,అనంతరం చంద్రగిరి పోలీస్ స్టేషన్ కు వెళ్లి సిఐ కి వినతి పత్రం అందజేశారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు ని అరుణ్ కుమార్ అనుచిత వ్యాఖ్యలు చేసి కించపరిచినందుకు అతనిని వెంటనే అరెస్ట్ చేయాలని, అలా చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని, చంద్రగిరి మండల దళిత సంఘాల నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హరి,శంకర్, బాలసుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## సమరస తసేవాఫౌండేషన్.ఆధ్వ ర్యంలో అమ్మవార్లకి ఆషాడం సారె అందజేత

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం సమరసత సేవా ఫౌండేషన్ మండల మహిళా కన్వీనర్లు, సభ్యులు 40 మంది ఆధ్వర్యంలో పట్టణంలోని అల్లూరి పోలేరమ్మ, కాలేజీ రోడ్డులో గల పోలేరమ్మ, కనకదుర్గమ్మలకు ఆషాడం సారె అందజేయడం జరిగింది ఈ ఆషాడం సారె కార్యక్రమాన్ని ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు ఘన స్వాగతం తో మహిళలందరూ అమ్మవార్లకి భక్తిశ్రద్ధలతో సారె అందజేసి పూజలు చేశారు ఈ సందర్భంగా కనకదుర్గమ్మ గుడి అర్చకులు మాట్లాడుతూ పంచాంగం ప్రకారం తెలుగు నెలల్లో ప్రతి నెలకు ఒక్కొక్క విశిష్టత ఉందని అందులో ఆషాడ మాసంలో అమ్మవారికి సారె మరియు వివిధ రకాల పూజలు చేయటం వలన శుభ ఫలితాలు వస్తాయని, ఈ మాసంలో మంత్రోచ్ఛరణ చేయడం వలన కుటుంబం అభివృద్ధి చెందుతుం దని, పలు రకాల దోషాలకి హెూమాల ద్వారా పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారుఈ సందర్భంగా మహిళా కన్వీనర్ గుంటక వనజాక్షి మాట్లాడుతూ ఈ ఆషాడ మాసంలో వాతావరణ మార్పుల కారణంగా ఇంటిల్లిపాది సుఖ సంతోషాలతో ఆరోగ్యం బాగుండాలని, గ్రామ దేవతలకు ఆషాడం సారె కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు చిర్లంచర్ల బాలమురళీ కృష్ణ,వెంకటేశ్వర్లు, అల్లూరి రెడ్డి,ఆదినారాయణ, వెంకటరెడ్డి,చెన్నకేశవులు, శ్రీధర్ రెడ్డి, జిల్లా ధర్మ ప్రచారక్ అవిశినేని రమణయ్య,మహిళా కన్వీనర్లు రేణుక,మల్లీశ్వరి,భాగ్యలక్ష్మి,మరియు కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం డిపో ఎదుట ధర్నా

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం ఏపీ పిటీడీ( ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకుమార్కాపురం డిపో ఎదుట యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ భాషా హుస్సేన్ అధ్యక్షతన " ధర్నా కార్యక్రమం" జరిగినది. ఈ ధర్నాను ఉద్దేశించి జోనల్ సహాయ కార్యదర్శి వివిఎస్శాస్త్రిమాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులందరికీ గత ఆరేళ్లుగా పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి, ఆర్టీసీలో ఖాళీగా ఉన్న 10 వేల మంది సిబ్బంది నియామకాలకు ప్రభుత్వం వెంటనే అనుమతులు ఇవ్వాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ ఏ సొంతంగా కొనుగోలు చేయాలని, ఎలక్ట్రికల్ బస్సుల నిర్వహణ కొరకు దీపోవాలని ప్రైవేట్ ఆపరేటర్లకు లీజ్ కు ఇచ్చే విధానాన్ని విరమించుకోవాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సిబ్బందితోనే నడపాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు IR వెంటనే ప్రకటించాలని, 12 వ పి ఆర్ సి కమిషన్ వెంటనే నియమించాలని ఆర్టీసీ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు సంబంధించిన సర్కులర్ నెంబర్ :01/2019 యధావిధిగా అమలు జరిగేలా స్పష్టమైన ఆదేశాలు వెంటనే ఇవ్వాలని, ఆర్టీసీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆప్కాస్ లో చేర్చాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ జనార్ధన రావు, జిల్లా ప్రచార కార్యదర్శి శేఖర్ నాయుడు, డిపో అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నాని ఎడిసి నాగేశ్వరరావు, అల్తాఫ్, గ్యారేజీ కోశాధికారి ఆంజనేయులు, వలి, షేక్షావలి, షహన్నా ల తో పాటుగా అత్యధిక మంది పాల్గొన్నారు.

## చంద్రగిరిలో పలు మెడికల్ షాపులను తనిఖీ చేసి డ్రగ్ ఇన్స్పెక్టర్ రూత్..!

ప్రజా భూమి, చంద్రగిరి:



చంద్రగిరిలో పలు మెడికల్ షాపులను తనిఖీ చేసిన డ్రగ్ ఇన్స్పెక్టర్ రూత్.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమెడికల్ షాపులలో మత్తు కలిగించే మందులు విక్రయిస్తేకఠిన చర్యలుతీసుకుంటామనితెలిపారు.మెడికల్ షాపులలో ఫార్మాశిస్టు పర్యవేక్షణలోనే మందులు విక్రయించాలి.అర్హత కలిగిన వైద్యులు సిఫార్సు చేస్తేనే మందులు విక్రయించాలి.నకిలీ మందులు (బిల్లులు లేని మందులు) పంపిణీ చేస్తే కేసులు నమోదు చేస్తాం అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా మందులు విక్రయిస్తే షాపు మూడు నెలలు సీజ్ చేసిఆరు నెలలు నుండి ఏడేళ్ల వరకు జైలు శిక్ష తప్పదనిఆమె హెచ్చరించారు.

## శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించిన తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి


ప్రజాభూమి, రామచంద్రపురం



తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట సమీపాన ఉన్న శ్రీ శక్తి పీఠంలో శ్రీ పాతాళ శ్వేత వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తొమ్మిదవ రోజు శుక్రవారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు, ప్రత్యేక హెూమాలు చేశారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు నెయ్యి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.,శ్రీ వారాహి అమ్మవారు శ్రీ వజ్ర వారాహి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఉత్సవాలలో తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి శ్రీ పాతాళ శ్వేత వారాహి దేవి అమ్మవారికి, శ్రీ మరకత శక్తి కాళీ దేవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ కుర్తాళం పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి వారిని, మాతాజీ శ్రీ శక్తి పీఠాధిస్వరి రమ్యానంద భారతి మహాస్వామిని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ శక్తి పీఠానికి విచ్చేసిన తుడా ఛైర్మన్ కు కూటమి నాయకులు, పీఠం నిర్వహికులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి దంపతులు,పీఠం మేనేజింగ్ సెక్రటరీ శ్రీకాంత్ , మేనేజర్ ప్రసాద్ , కూటమి నాయకులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించిన తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష

ప్రజాభూమి, రామచంద్రపురం



తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట సమీపాన ఉన్న శ్రీ శక్తి పీఠంలో శ్రీ పాతాళ శ్వేత వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తొమ్మిదవ రోజు శుక్రవారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు, ప్రత్యేక హెూమాలు చేశారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు నెయ్యి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.,శ్రీ వారాహి అమ్మవారు శ్రీ వజ్ర వారాహి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఉత్సవాలలో తిరుపతి నగరం మేయర్ డాక్టర్ శిరీష శ్రీ పాతాళ శ్వేత వారాహి దేవి అమ్మవారికి, శ్రీ మరకత శక్తి కాళీ దేవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ కుర్తాళం పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి వారిని, మాతాజీ శ్రీ శక్తి పీఠాధిస్వరి రమ్యానంద భారతి మహాస్వామిని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ శక్తి పీఠానికి విచ్చేసిన తిరుపతి మేయర్ కు , పీఠం నిర్వహికులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దాదాపు 20 వేల మందికి అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పీఠం మేనేజింగ్ సెక్రటరీ శ్రీకాంత్ , మేనేజర్ ప్రసాద్ , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## రైతన్నల అభివృద్ధే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయం

విత్తనాల్లో నాణ్యత... పాలనలో నిబద్ధత - బీజేపీ భావజాలం - హరీష్ బాబు

రైతు కోసం మడిసిపడే కేంద్ర బీజేపీ సాక్షిగా మినీకిట్లు..హరీష్ బాబు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



రైతుల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పరమావధి వ్యవసాయరంగ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ ఆహార భద్రత మిషన్ (%చీ్‌అశీఖశ్రీ ఖీశీశీ సావఖబతీఱ్‌ఎ వీఱంంఱశీ - చీఖీూవీ%) కింద, తురబి పంటలకు ప్రోత్సాహంగా నాణ్యమైన కందుల మినీకిట్ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు శుక్రవారం ధర్మవరం రూరల్ మండలం దర్శినమల గ్రామంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి కేటాయించబడిన మొత్తం 10,473 కిట్లకు (మొత్తం 418.92 క్వింటాళ్లకు) పైగా నాణ్యమైన విత్తనాలను నాలుగు మండలాలకు చెందుతున్న అర్హులైన రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు.వాటిలో ధర్మవరం మండలానికి 2,758 కిట్లు, బత్తలపల్లి మండలానికి 2,085 కిట్లు, తాడిమర్రి మండలానికి 1,380 కిట్లు, ముదిగుబ్బ మండలానికి 4,250 కిట్లు కేటాయించడం జరిగింది.ఇది ఒక రకంగా రైతుల ఆశలకి నిలయంగా మారిన పథకంగా నిలిచింది.కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని రూపొందించిన %చీఖీూవీ% మిషన్ ద్వారా మిల్లెట్లతో పాటు కందుల పంటలకు నాణ్యమైన విత్తనాలు,శిక్షణ, ఆర్థిక సాయాన్ని కల్పించడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెరిగేలా,ఆదాయ స్థాయిలో వృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్రం విస్తృత ప్రణాళికలు రూపొం దించింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన హరీష్ బాబు మాట్లాడుతూ, రైతన్నల బాగోగులు పట్టించుకునే ప్రభుత్వం ఇవాళ కేంద్రంలో ఉంది. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ప్రతి గ్రామానికి, ప్రతి రైతుకు మద్దతుగా వ్యవ సాయ రంగ అభివృద్ధికి అవసరమైన ప్రతి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నాం. ఈరోజు పంపిణీ చేసిన కందుల మినీకిట్లు రైతుల పంటల నాణ్యతను పెంచి,వారికొక భరోసా కలిగిస్తాయి అని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా రైతుకు భరోసా, భవిష్యత్తుకు అండగా నిలబడుతున్నది బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అని హరీష్ బాబు పేర్కొన్నారు. రైతన్నల అభివృద్ధే మన ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎల్.లక్ష్మా నాయక్, మండల వ్యవసాయ అధికారి ఎన్.ఎమ్. ముస్తఫా, ఎం.పి.ఈ.ఓ రాజేశ్వరి,బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, పోతుకుంట రాజు, పోతులనగేపల్లి లక్ష్మీనారాయణ, ధనుంజయ, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను కలిసిన ముక్కన్నగారి గుణశేఖర్

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

ఇటీవల జరిగిన సంస్థాగత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గుంతకల్లు పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన ముక్కన్న గారి గుణశేఖర్ శుక్రవారం కర్నూలు జిల్లా ఆలూరులో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన సంస్థాగత ఎన్నికల్లో టిడిపి పట్టణ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు గుణశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే సోదరులు గుంతకల్లు టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు కూడా కలిశారు. అలాగే తనపై నమ్మకం ఉంచి ఈ బృహత్తర బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు



ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా

ఈ కార్యక్రమంలో గుణశేఖర్ తో పాటు మోకా సుధ, ముక్కనగారి నారాయణ, వార్డు ఇన్చార్జి పరశురాం, ప్రభ, అశోక్, బాలరాజు, శ్రీకృష్ణ బాబు, బొట్టు శేఖర్ తదితర గుంతకల్లుకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువ వైద్యుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోంది..!

- ఆందోళన వ్యక్తం చేసిన గుంతకల్లు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షుడు అబ్దుల్ బాసిద్

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



యువ వైద్యుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని గుంతకల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షుడు అబ్దుల్ బాసిద్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.గత నాలుగు రోజులుగా విజయవాడలో ఏపీ మెడికల్ కౌన్సిల్ కార్యాలయంలో ఉన్న హెల్త్ యూనివర్సిటీ ఎదుట విదేశాల్లో మెడికల్ కోర్సులు పూర్తి చేసిన వందలాదిమంది. యువ వైద్యులు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కోసం ఆందోళన చేస్తున్న విషయం అందరికి తెలిసిందే.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువ వైద్యుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు చాలా బాధాకరం అని తీవ్రంగా ఖండించారు.ప్రజలకు సేవ చేయాలనే భావనతో వైద్య విద్యను అభ్యసించిన తర్వాత పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ కూటమి ప్రభుత్వం యువ వైద్యుల రిజిస్ట్రేషన్లను నిలిపివేయడం చాలా సిగ్గుచేటు అన్నారు. తమ పర్మినెంట్ రిజిస్ట్రేషన్ లను వెంటనే జరపాలని ప్రభుత్వానికి అనేకసార్లు మొరపెట్టుకున్నప్పటికీ యువ వైద్యుల పట్ల కూటమి సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. గత నాలుగు రోజులుగా విజయవాడలో ఏపీ మెడికల్ కౌన్సిల్ కార్యాలయంలో ఉన్న హెల్త్ యూనివర్సిటీ వద్ద నిరసన తెలిపారు.నిరసన తెలుపుతున్న యువ వైద్యులు వద్దకు వంద మందికి పైగా పోలీసులు చేరుకొని యువ వైద్య విద్యార్థులపై పోలీసులు మూకుమ్మడిగా దాడి చేసి మహిళలు అని కూడా చూడకుండా జుట్టు పట్టుకొని రోడ్డు మీద ఈడ్చుకుంటూ ట్రక్కుల్లో పడేయటం విచారకరమన్నారు. యువవైద్య విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వం పోలీసులతో ఉద్యమాన్ని అణచివేయాలని ఈ విధంగా వ్యవహరించడం చాలా బాధాకరమైన విషయం. రక్షణ కల్పించాల్సినటువంటి పోలీసులు రౌడీలు మాదిరిగా.. యువ వైద్యులకు అండగా నిలిచినటువంటి విద్యార్థి సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టులు చేసి రాత్రి వరకు పోలీస్ స్టేషన్లో పెట్టడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి యువ వైద్యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు నిర్వహిస్తామని కూటమి ప్రభుత్వానికి స్పష్టం చేశారు.

## బలవంతంపు పాఠశాలవిలీన ప్రక్రియ ను ఆపండి

### జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ప్రజా సంఘాలు

ప్రజాభూమి ,తిరుపతి



తిరుపతి జిల్లా లోని తడ, కేవీబీ పురం, రామచంద్ర పురం, పుత్తూరు, దొరవారి సత్రం, సూళ్లూరుపేట, గూడూరు, నాయుడుపేట మండలాలో పాఠశాల విలీన ప్రక్రియ ను తల్లితండ్రులు, గ్రామస్తులు, విద్యా కమిటీ ల ఆధ్వర్యంలో తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్నారని అలాంటి సమస్యత్మక పాఠశాల లను కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు అక్బర్, రవి, సిఐటియు నాయకులు జయచంద్ర లు కలెక్టర్ వెంకటేశ్వర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చి పాఠశాల విలీనం సమస్యలపై చర్చించారు. ఈ మండలాలలో గత 4 నెలలు నుంచి "మా ఊరి బడి- మాకే కావాలని" పోరాడుతున్న స్థానిక మండల విద్యాశాఖ అధికారులు ఈ తీవ్రత ను రిపోర్ట్ పంపి పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు అన్నారు. ఈ విలీనం ప్రక్రియ ద్వారా అనేకమంది ఎస్సి, ఎస్టీ, బీసీ బలహీన వర్గాల విద్యార్థులు చదువుకు దూరం అయ్యేట్టు వంటి ప్రమాదాలు ముందుకు వస్తాయి అని వారు తెలిపారు. ప్రజాస్వామ్యయూతంగా ఎన్నికైనా విద్యా కమిటీ ల అభిప్రాయాలూ, తల్లితండ్రులు అభిప్రాయాలూ తీసుకోకుండా అధికారులు అత్యుత్సహం చూపి బలవంతంగా పాఠశాల లను గందరగోళంగా విలీనం చేసి విద్యార్థులను 22 రోజుల నుంచి బడి బయటే ఉండేటువంటి పరిస్థితి ను తెచ్చి పెట్టారు అని వారు అన్నారు. ఇలాంటి పాఠశాల ను విలీనం చేయకుండా పేద విద్యార్థు చదువులు సజావుగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ ను కోరారు.కలెక్టర్ మాట్లాడుతూ.... ఈ పాఠశాల విలీనం తీవ్రంగా ఉన్న సమస్యలు పరిష్కరిస్తాం అని, అలాంటి పాఠశాల లను విలీనం ప్రక్రియ నుంచి మినహాయించి కొనసాగేలా చేస్తాం అని, హైవే, వాగులు, వంకలు, చిన్నారులకు ఇబ్బంది కల్గించే పాఠశాల లను కొనసాగేలా చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు128 వ జయంతి

### నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్,

ప్రజాభూమి మార్కాపురం.

మార్కాపురం.స్వాతంత్ర్య సమరయోధుడు, నిస్వార్థ దేశభక్తుడు, విప్లవ వీరుడు, అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగ మార్కాపురండీఎస్పీకార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ మరియు పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీతారామరాజు భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడు, మన్యం వీరుడు. ఆయన బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఢీకొట్టేందుకు పరిమిత వనరులతో సాగించిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది. మన్యం ప్రజల హక్కుల కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి, కేవలం 27 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన విప్లవ జ్యోతి ఆయనే అని, ఆయన దేశభక్తి, జాతీయవాద స్ఫూర్తి భారతీయుల హృదయాల్లో జ్వాలలు రేకెత్తించిందన్నారు. దేశంలో బ్రిటిష్ పాలకుల దోపిడీ, దురాగతాలు, దమనకాండలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేపట్టేందుకు అనేకమందిని ప్రేరేపించిందని గుర్తుచేశారు. బ్రిటీష్ పాలకుల



అక్రమాలపై తిరుగుబాటుకు అనేక మందికి స్ఫూర్తిగా నిలిచారు. ఈ జయంతి సందర్భంగా ఆ మహావీరుడిని మనమందరం ఒక్కసారైనా స్మరించుకుందాం.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, సిఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు. .

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677